17 సూర్య
చిత్తూరు | తిరుపతి
మంగళవారం | 27 ఫిబ్రవరి 2024 | పేజీలు 13

14 ఏళ్లలో రాని కృష్ణా నీళ్లు..

# 57 నెలల్లో తీసుకొచ్చాం..



- కుప్పం బీసీల సీటు.. ఆ సీటును చంద్రబాబు కబ్జా చేశారు
- మీ బిడ్డ ప్రభుత్వంలో కుప్పంలోని 93.29 ప్రజలకు లబ్ధి చేకూర్చాం
- కుప్పం ప్రజలకు డీబీటీ కింద రూ. 1400 కోట్లు అందించాం
- 6,300 ఎకరాల ఆయకట్టుకు సాగునీరు, 4.02 లక్షల మందికి తాగునీరు..
- రూ.535 కోట్ల ఖర్చుతో మరో 2 రిజర్వాయర్లు నిర్మిస్తాం :కుప్పం సభలో సీఎం జగన్

వివరాలు 2 లో












ఎన్నికల వేళ...

# ఫోన్ కాల్ మోత...

కాల్ సర్వేలతో
అభ్యర్థుల ప్రచారం
ఇదెక్కడి గోల
రా బాబు......
అంటున్న ప్రజలు

పెనుమూరు, మేజర్‌న్యూస్:

ఏమయ్యా..... నీ ఫోన్ అప్పటినుంచి మొగుతూనే ఉంది... కాస్త తీయయ్యా.... నాకెవరు ఫోన్ చేస్తారే..... ఏదైనా కంపెనీ కాల్ అయి ఉంటుంది.. కాదండి ...ఇది మామూలు ఫోన్ నెంబర్ లా ఉంది... ఏది ఇలా ఎ.ట్రా....హలో ఎవరండీ...అవతల నుండి.. నేను మీ జగన్మోహన్ రెడ్డిని,.. నేను మీ చంద్రబాబు నాయుడు ని,..... నేను మీతో మాట్లాడుతున్నాను... మీ నియోజకవర్గంలో..... నీ అభ్యర్థిగా కావాలనుకుంటున్నారా.....? అయితే ఒకటి నొక్కండి.... వద్దనుకుంటే నోటా కోసం రెండు నెంబర్ ని నొక్కండి..... సరిగ్గా అర్థం కాకపోతే మళ్లీ వినాలనుకుంటే జీరో నొక్కండి.... అంటూ ఫోన్ పెట్టేసాడు. ఏమైంది మామ.... అలా నోరు వెళ్ళబెట్టుకుని నిలబడి ఉండిపోయావు... ఎవరు ఫోన్లో మాట్లాడింది....? మన సీఎం.... గారు...? అవునా నిజమేనా.....! అవునే.... తమ అభ్యర్థిని..... ఎవరిని పెట్టాలని మమ్మల్ని అడుగుతున్నారు...!

మిగతా 3 లో



## బిజెపి నిధులతో వైసిపి సోకులా.?

4లో..

జీడీ నెల్లూరు వైసిపి అభ్యర్థిగా

## సీటు ఇస్తే గెలిచి చూపిస్తా

కొత్తపల్లి మణి

3లో..

టీటీడీ ధర్మకర్తల మండలి సమావేశంలో

# ముఖ్య నిర్ణయాలు



బోర్డు సమావేశంలో మాట్లాడుతున్న కరుణాకర రెడ్డి

- 3 నుండి 20వేల వరకు జీతాలు పెంచుతూ టీటీడీ బోర్డు తీర్మానం
- . ఆనందోత్సాహాలతో ఉద్యోగులు
- రెగ్యులర్ ఉద్యోగులకు ఇప్పటికే ఇంటిస్థలాల పంపిణీ
- టీటీడీ చరిత్రలో ఇది నభూతో న భవిష్యత్
- తాను పేదలు,ఉద్యోగుల పక్షపాతినని మరోసారి రుజువు చేసుకున్న కరుణా

వివరాలు 2 లో

తిరుపతి బరిలో....

# నిలిచేది ఎవరు.. గెలిచేది ఎవరు?

8లో..

మొదటిపేజీతరువాయి....

### 14 ఏళ్లలో రాని కృష్ణా నీళ్లు..

# 57 నెలల్లో తీసుకొచ్చాం...సీఎం జగన్



**శాంతీపురం, మేజర్‌న్యూస్**:35 ఏళ్లు ఎమ్మెల్యేగా.. 14 ఏళు ముఖ్యమంత్రిగా పనిచేసిన వ్యక్తి సొంత నియోజ కవర్గానికి తీసుకురాలేని కృష్ణా నీటిని మీ బిడ్డ కేవలం 57 నెలల్లో తీసుకొచ్చాడని సీఎం జగన్ పేర్కొన్నారు. కొండలు, గుట్టలు దాటుకుని 672 కిలోమీటర్ల పాటు శ్రీశైలం ప్రాజెక్టు నుంచి హంద్రీనీవా సుజల స్రవంతి ద్వారా కుప్పం నియోజకవర్గానికి నీళ్లందించే ఈ గొప్ప కార్యక్రమం చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖిం చాల్సినదని పేర్కొన్నారు. చంద్రబాబు హయాంలో కుప్పానికి నీళ్లిచ్చే కుప్పం బ్రాంచ్ కెనాల్ ఆయనకు ఆదాయ వనరుగా ఉంటే.. మన ప్రభుత్వంలో ప్రజల కు సాగు, తాగు నీరు అందించడమే లక్ష్యంగా పను లు చేసి ఎట్టకేలకు కృష్ణమ్మను కుప్పానికి తీసుకొచ్చా మని సీఎం జగన్ పేర్కొన్నారు. శ్రీశైలం ప్రాజెక్టు ను ంచి హంద్రీ-నీవా కాలువల మీదుగా కుప్పం బ్రాంచ్ కెనాల్ ద్వారా సీఎం జగన్ కృష్ణా జలాలను కుప్పం నియోజకవర్గానికి విడుదల చేశారు. అంతకు ము ందు కృష్ణా జలాలకు సీఎం జగన్ ప్రత్యేక పూజలు చే సారు. అనంతరం స్థానికంగా ఏర్పాటు చేసిన బహిర ంగ సభలో సీఎం జగన్ మాట్లాడుతూ కుప్పం నియో జకవర్గ ప్రజలకు 2022, సెప్టెంబరు 23న ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నట్లు ప్రకటించారు. హంద్రీ-నీవా సుజల స్రవంతి పథకంలో అంతర్భాగమైన కు ప్పం బ్రాంచ్ కెనాల్‌ను వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో యుద్ధప్రాతిపదికన పూర్తిచేసినట్లు వివరించారు. దీని ద్వారా కుప్పం బ్రాంచ్ కెనాల్ ద్వారా కుప్పం, పలమనేరు నియోజకవర్గాల్లో 6,300 ఎకరాల ఆయ కట్టుకు సాగునీరు, 4.02 లక్షల మందికి తాగునీరు అందుతుందన్నారు. కుప్పం నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకుంటూనే మరింత నీటి స్టోరే జీ కోసం కుప్పంలో తాగు, సాగునీటి కష్టాలకు శాశ్వ తంగా చెక్ పెట్టేలా రూ. 535 కోట్ల ఖర్చుతో మరో 5 వేల ఎకరాలకు సాగు నీరందించే రెండు కొత్త రిజ ర్వాయర్ల నిర్మాణానికి సీఎం జగన్ శంకుస్థాపన చేశా రు.

**కుప్పం ప్రజల కన్నా తన బినామీల బాగే చంద్రబాబుకు ముఖ్యం...**

చంద్రబాబు హయాంలో కుప్పం బ్రాంచ్ కెనాల్ లో లాభాలు వచ్చే పనులు అతి తక్కువ నిధులు ఖర్చయ్యే పనులు మాత్రమే చేశారని సీఎం జగన్ విమర్శిం చారు. కుప్పంలోని 2 లక్షల మంది ప్రజల కంటే చంద్రబాబు తన పెత్తందారులకు వచ్చే అవినీతి డబ్బే ముఖ్యంగా భావించారన్నారు. కుప్పం బ్రాంచ్ కెనాల్ నిర్మాణం ప్రారంభదశలో తన వాళ్లకు కాంట్రెక్టులు కట్టబెట్టి అంచనాలు పెంచి తక్కువ డబ్బులు ఖర్చు పెట్టే పనులు మాత్రమే చేసి ఖజానాను దోచుకు న్నారని విమర్శించారు. కుప్పానికి నీళ్లు ఇవ్వడానికి కూడా ఆదాయంగా మార్చుకున్న చంద్రబాబును ఏమ నాలో అర్థం కావడం లేదన్నారు. చంద్రబాబుకు తనపై కోపం వచ్చినప్పుడల్లా పులివెందుల, కడప, రాయ లసీమను విమర్శిస్తారు. తాను ఏనాడు కుప్పం ప్రజలను ఒక్క మాట కూడా అనలేదని కుప్పంలో ఉ న్నా అమరావతి, వైజాగ్ లో ఉన్నా మీ బిడ్డ ప్రభుత్వం ఎవరిపై ఎలాంటి వివక్ష చూపలేదని, పార్టీలు, కులాలు చూడకుండా పేదలకు సంక్షేమాన్ని అందిం చామన్నారు. కుప్పంలో ఉన్న ప్రజలు, పేదలు ఎపు డూ నా వాళ్లేనని సీఎం జగన్ అన్నారు. కుప్పం ప్రజ లకు మనస్ఫూర్తిగా మంచి చేశాం. సంక్షేమం అందిం చామన్నారు. కుప్పంలో మొత్తం 87,941 వేల కుం టుంబాలు ఉంటే ఈ 58 నెలల పాలనలో 82,039 వేల కుంటుంబాలకు అంటే 93.29 శాతం మందికి ప్రయోజనం అందించామన్నారు. మన ప్రభుత్వంలో రాష్ట్ర మొత్తం మీద నా అక్క చెల్లెమ్మల ఖాతాల్లోకి రూ. 2.50 లక్షల కోట్లు చేర్చగా.. ఒక్క కుప్పంలోనే రూ. 1400 కోట్లను నా అక్క చెల్లెమ్మల ఖాతాల్లోకి చేర్చామని సీఎం జగన్ పేర్కొన్నారు. కుప్పం నియోజకవర్గానికి ఎవరి వల్ల మేలు జరిగిందో ఆలోచించాలని ప్రజలను కోరారు.

**కుప్పం బీసీల సీటు.. ఆ సీటును చంద్రబాబు కబ్జా చేశారు.. సీఎం జగన్**

చంద్రబాబు సొంత నియోజవర్గంలో చంద్రగిరిలో మంత్రిగా ఉండి 1983లో ఎమ్మెల్యేగా పోటీ చేస్తే ఏకంగా 17 వేల ఓట్ల తేడాతో చంద్రగిరి ప్రజలు ఆ యన్ను ఓడించారు. ఆ తరువాత బీసీలు, పేదలు ఎక్కువగా ఉన్న కుప్పానికి వచ్చి చంద్రబాబు తన ధన బలంతో బీసీ సీటును కబ్జా చేసి కుప్పంలో నియ ంతలా కొనసాగుతున్నారని సీఎం జగన్ విమర్శిం చారు. 35 ఎమ్మెల్యేగా గెలిచిన కుప్పంలో కనీసం ఇ ళ్లు కట్టుకోవాలనే ఆలోచన కూడా చంద్రబాబుకు రాకపోవడం దారుణమన్నారు. సొంత నియోజకవ ర్గంలోని ప్రజలకే మంచి చేయని వ్యక్తి, చంద్రబాబు వల్ల కుప్పానికే మేలు జరగలేదంటే రాష్ట్రానికి సీఎ ంగా, కుప్పానికి ఎమ్మెల్యేగా పోటీ పడే అర్హత ఉందా అని సీఎం జగన్ ప్రశ్నించారు. కుప్పానికే మంచి చే యని చంద్రబాబు ఈ రోజు పొత్తుల కుట్రలతో ఎన్ని కలకు వస్తున్నారని, మంచి చేసుంటే పొత్తుల అవస రం ఎందుకు వస్తుందనే ప్రశ్నకు మాత్రం చంద్రబాబు సమాధానం చెప్పరని విమర్శించారు. చంద్రబాబు తన మొత్తం రాజకీయ జీవితంలో ప్రజలకు ఏదైనా మంచి చేశారా.. ఒక్క పథకం తీసుకొచ్చారా అంటే లేనేలేదని సీఎం జగన్ పేర్కొన్నారు. అది కాకుండా బీసీలు అత్యధికంగా ఉన్న కుప్పంలో కూడా బీసీలకు సీటు ఇవ్వకపోవడమే చంద్రబాబు రాజకీ యం అంటూ



విమర్శించారు. వీటిపై మాట్లాడని చం ద్రబాబు తలుపులు బిగించుకుని ప్యాకేజీపై దత్త పు త్రుడితో మాట్లాడతారని విమర్శించారు. చంద్రబాబు వల్ల ఎవరికి మంచి జరిగిందో చెప్పాలని ఒక వేల కాపులకు మంచి చేశారా అని ప్రశ్నించారు. మరి అలా అయితే కాపు నేత వంగవీటి రంగాను హత్య వెనుక ఉన్న చంద్రబాబు సంగతి ఏంటని ప్రశ్నిం చారు.

**కుప్పానికే ప్రయోజనం లేని చంద్రబాబుతో రాష్ట్రానికేం ప్రయోజనం.. సీఎం జగన్**

కుప్పం నియోజకవర్గానికి 35 ఏళ్లుగా ఎమ్మెల్యేగా, 14 ఏళ్లు సీఎంగా పనిచేసిన చంద్రబాబు కనీసం కుప్పం బ్రాంచ్ కెనాల్ పూర్తి చేసి నీళ్లు ఇవ్వలేదంటే.. కుప్పానికే ప్రయోజనం లేని చంద్రబాబుతో రాష్ట్రానికి ఏం ప్రయోజనం ఉంటుందో ప్రజలే ఆలోచించు కోవాలని సూచించారు. 14 ఏళ్లలో జరగని మంచి కేవలం 58 నెలలు పనిచేసిన మీ బిడ్డ ప్రభుత్వంలో జరిగిన అంశం చూడాలని సీఎం జగన్ కోరారు. కుప్పానికి రెవెన్యూ డివిజన్, మున్సిపాలిటీ, పోలీస్ సబ్ డివిజన్ ఇచ్చినది మీ జగన్ మాత్రమేనన్నారు. ప్రతిపక్ష నాయకుడి నియోజకవర్గమని చూడకుండా కుప్పానికి నీళ్లిచ్చిన మీ బిడ్డ ప్రభుత్వం పనిచేస్తుందో.. గత టీడీపీ ప్రభుత్వం పనిచేస్తుందో ఆలోచించాలని కోరారు. చిత్తూరు డెయిరీని బాగుచేసి రైతలకు ఆదా యం కల్పించింది మీ బిడ్డ ప్రభుత్వమేనని పేర్కొన్నా రు. ప్రతిష్టాత్మక వేళ్లూరు మెడికల్ కాలేజీని చిత్తూరు కు రాకుండా, కుప్పం ప్రజలకు అందుబాటులోకి రాకుండా చేసిన చంద్రబాబేనని సీఎం జగన్ విమర్శి ంచారు. ఇలాంటి మెడికల్ కాలేజీని ప్రారంభించేలా చేసింది మీ జగన్ అన్నారు. కుప్పంలో విద్యుత్ సబ్ డివిజన్లు, ఇంటగ్రేటెడ్ ఆఫీస్ కాంప్లెక్స్ లను నిర్మిస్తున్నది మీ జగన్ మాత్రమేనన్నారు.

**కుప్పం ప్రజలకు చంద్రబాబు చేసింది ఓ పెద్ద సున్నా..**

చంద్రబాబు కుప్పం ప్రజలకు చేసింది ఓ పెద్ద సున్నా మాత్రమేనని సీఎం జగన్ విమర్శించారు. కావాలంటే మీ బ్యాంకలకు వెళ్లి గత పేదళ్ల అకౌంట్ స్టేట్మెంట్స్ తీసుకుని చూడండి. గత పదేళ్లలో, ఈ ఐదేళ్లలో ప్రభుత్వం నుంచి ఎంత ప్రయోజనం వచ్చిందో చెక్ చేసుకోండి నిజం మీకే తెలుస్తుందని ప్రజలకు సీఎం జగన్ సూచించారు. చంద్రబాబు హయాంలో కనీసం ఒక్క రూపాయైనా మీ బ్యాంకు ఖాతాల్లోకి వచ్చిందేమో చూసుకోవాలని కోరారు. ఈ 57 నెలల కాలం లో ఎన్ని లక్షలు అందుకున్నారో ప్రజలు ఒకసారి ఆలోచించుకోవాలన్నారు. ప్రతి నెలా 1వ తేది ఉదయమే వలంటీర్లు నేరుగా ఇంటికే వచ్చి చిరున వ్వుతో పెన్షన్లు అందిస్తున్నారని దీని కోసం ఎక్కడా ప్రభుత్వ కార్యాలయాల వద్ద పడిగాపులు, క్యూ లైన్లు లేవన్నారు. ఇలాంటి స్వచ్ఛమైన వ్యవస్థను చంద్ర బాబు తన జీవితంలో క్రియేట్ చేయడం కాదు కనీ సం ఆలోచించలేదని విమర్శించారు. మీ ఆత్మగౌరవం, ఆత్మాభిమానాన్ని కాపాడే ఆలోచనే చంద్రబా బుకు లేదన్నారు. కుప్పం చంద్రబాబు కేవలం 31 వేల మందికి పెన్షన్ ఇస్తే మన ప్రభుత్వంలో 45,374 మంది కుప్పంలో పెన్షన్లు తీసుకుంటు న్నారు. పెన్షన్ల కోసం చంద్రబాబు రూ. 200 కోట్లు కూడా ఇవ్వలేదని, మీ బిడ్డ మాత్రం రూ. 500 కోట్లకు పైగా ఇచ్చారని సీఎం జగన్ పేర్కొన్నారు. ఇప్పుడు మనందరి ప్రభుత్వంలో గతంలో ఎప్పుడూ లేని విధంగా రైతు భరోసా ద్వారా 44,640 మంది రైతన్నలకు రూ. 214 కోట్లు అందించామని సగర్వ ంగా తెలియజేస్తున్నట్లు సీఎం జగన్ పేర్కొన్నారు. చంద్రబాబు హయాంలో రైతన్నలకు నిధులు కాదు రైతులకు భరోసా.. రైతు భరోసా రెండూ లేవన్నారు. మీ బిడ్డ ప్రభుత్వం నిర్మించిన 93 గ్రామ, వార్డు సచివాలయాలు కనిపిస్తాయన్నారు. 1400 వలంటీర్లు సేవలు కుప్పం ప్రజలకు లంచాలు, వివక్ష లేని సేవలు అందుతున్నాయన్నారు. ప్రతి గ్రామంలో విలే జ్ క్లినిక్స్ ఉన్నాయని కుప్పంలో 76 ఉన్నాయి. ఈ వ్యవస్థలన్నింటిలో 942 మంది మన పిల్లలు పనిచేస్తు న్నారన్నారు. చంద్రబాబు 14 ఏళ్లు సీఎంగా ఉన్నప్పు డు ఇవన్నీ జరగలేదని, మీ బిడ్డ 57 నెలల పాలనలో మాత్రమే జరిగాయన్నారు. డ్వాక్రా అక్కచెల్లెమ్మలను రుణాల మాఫీ చేస్తానని చంద్రబాబు మోసం చేస్తే మనందరి ప్రభుత్వం డ్వాక్రా అక్కచెల్లెమ్మలకు అండగా రాష్ట్రంలో రూ. 26 వేల కోట్లు అందిస్తే, కుప్పంలో 44,808 మంది అక్కచెల్లెమ్మలకు రూ. 172 కోట్లు అందించామని సీఎం జగన్ పేర్కొన్నారు. గత ప్రభుత్వం సున్నావడ్డీ ఎగ్గొడితే మన ప్రభుత్వంలో సున్నావడ్డీ కింద రూ. 30 కోట్లు అందించి తోడుగా నిలబడ్డామన్నారు. ఇదే చంద్రబాబు హయాంలో లేని అమ్మఒడి పథకమే లేదని, మీ బిడ్డ ప్రభుత్వంలో అమ్మఒడి కింద కుప్పం నియోజకవర్గంలో 35,951 మంది తల్లులకు రూ. 155 కోట్లు ఇచ్చామని చెప్పడా నికి గర్వపడుతున్నట్లు సీఎం జగన్ పేర్కొన్నారు. చంద్రబాబు మీ బిడ్డ ప్రభుత్వానికి బేరీజు వేయమని ప్రజలను కోరుతున్నాన్నారు. 2014 నుంచి 2019 మధ్య ఇచ్చిన ఇళ్ల పట్టాల సంఖ్య సున్నా 0 అని సీఎం జగన్ అన్నారు. మీ బిడ్డ ప్రభుత్వం ఒక్క కుప్పంలో 15,720 ఇచ్చాం, ఈ నెలలోనే మరో 15 వేల ఇళ్ల పట్టాలు ఇవ్వనున్నట్లు తెలిపారు. మొత్తంగా నా అక్క చెల్లెమ్మలకు 30,720 ఇళ్ల పట్టాలు అందుతాయన్నారు.

**కుప్పం నియోజకవర్గానికి నీరందించిందిలా..**

కుప్పం బ్రాంచ్ కెనాల్‌లో 68.466 కిమీ వద్ద క్రాస్ రెగ్యులేటర్ (రామకుప్పం మండలం రాజుపాలెం వద్ద) నుంచి మద్దికుంటచెరువు (2.91 ఎంసీఎఫ్‌టీ), నాగసముద్రం చెరువు (0.25 ఎంసీఎఫ్‌టీ), మనేంద్రం చెరువు (13.78 ఎంసీఎఫ్‌టీ), తొట్లచెరు వు (33.02 ఎంసీఎప్‌టీ)లకు సీఎం జగన్ కృష్ణాజలా లను విడుదల చేశారు. ఆ తర్వాత మిగతా 106 చెరువులకు కృష్ణాజలాలను విడుదల చేయడంతో కుప్పం, పలమనేరు నియోజకవర్గాల్లో 6,300 ఎకరా ల ఆయకట్టుకు సాగునీరు, 4.02 లక్షల మందికి తా గునీరు అందింది.



## టీటీడీ ధర్మకర్తల మండలి సమావేశంలో ముఖ్య నిర్ణయాలు

తిరుమల, మేజర్‌న్యూస్:టీటీడీలో జీతాల పండగ జరిగింది. వివిధ విభాగాలలో అన్‌స్కిల్డ్, సెమీస్కిల్డ్, స్కిల్డ్, హైలీస్కిల్డ్ కేటగిరీల్లో పనిచేస్తున్న కార్పొరేషన్, కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ ప్రాతిపదికన పనిచేస్తున్న 9 వేల మందికి వేతనాలు పెంచేందుకు బోర్డు నిర్ణయం తీసుకున్నారు. టీటీడీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు భూమన కరుణాకరరెడ్డి అధ్యక్షతన సోమవారం తిరుమల అన్నమయ్య భవనంలో ధర్మకర్తల మండలి సమావేశం జరిగింది. ఇందులో తీసుకున్న ముఖ్య నిర్ణయాలు ఇలా ఉన్నాయి. గాలిగోపురం, 7వ మైలు శ్రీ ఆంజనేయస్వామివారి విగ్రహం, మోకాళ్లమిట్ట వద్ద భక్తులకు స్వామివారి గానామృతాన్ని వీనులవిందుగా వినిపించేందుకు "నిత్య సంకీర్తనార్చన" కార్యక్రమాన్ని ఏర్పాటు చేసేందుకు నిర్ణయం తీసుకుంది పాలకమండలి. అదేవిధంగా తాళ్లపాకలో అన్నమయ్య కళామందిరాన్ని నిర్మించి అక్కడ కూడా "నిత్య సంకీర్తనార్చన" కార్యక్రమాన్ని ఏర్పాటు చేసేందుకు నిర్ణయం . టీటీడీ ఆధ్వర్యంలో తిరుపతి పుట్టినరోజు పండుగను ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 24వ తేదీన నిర్వహించాలని నిర్ణయం. అదేవిధంగా టీటీడీ క్యాలెండరులో ఈ పవిత్ర రోజును చేర్చాలని నిర్ణయించారు. తిరుమల పెద్దజీయర్ స్వామి అనుమతి మేరకు, అదేవిధంగా ఆలయ ప్రధానార్చకుల సూచనల మేరకు శ్రీవారి ఆలయంలో ద్వారపాలకుల్కైన జయవిజయుల విగ్రహాలు ఉండే తలుపులు అరిగిపోయిన నేపథ్యంలో రూ. 1.69 కోట్లతో నూతనంగా బంగారు తాపడంతో తలుపులు ఏర్పాటుకు ఆమోదం తెలిపారు. గత బోర్డులో భక్తులకు శ్రీవారి వివాహకానుకగా వివిధ డిజైన్లలో మంగళ సూత్రాలు, లక్ష్మీకాసులు 4 గ్రా., 5 గ్రా., 10 గ్రా. వంటి 7 డిజైన్లలో తయారు చేసేందుకు తీసుకున్న నిర్ణయం మేరకు రూ. 4 కోట్లతో నాలుగు ప్రముఖ బంగారు ఆభరణాల తయారీ సంస్థలకు అనుమతి మంజూరుకు ఆమోదం తెలిపింది. హిందూ సనాతన ధర్మాన్ని దశదిశలా వ్యాప్తి చేయడంలో భాగంగా టీటీడీ ఇటీవల తిరుమలలో నిర్వహించిన సనాతన ధార్మిక సదస్సులో దేశ వ్యాప్తంగా వివిధ పీఠాధిపతులు, మఠాధిపతులు ఇచ్చిన సలహాలు, సూచనలను బోర్డు ఆమోదించడమైనది. టీటీడీ అటవీ విభాగంలో విధులు నిర్వహిస్తూ శ్రీ లక్ష్మీశ్రీనివాస మ్యాన్‌పవర్ కార్పొరేషన్‌లో ఉన్న ఉద్యోగులను తిరిగి వారి సొసైటిలకు బదిలీ చేసి, వారి వేతనాలు పెంచి, బస్సు పాసులు ఇచ్చేందుకు ఆమోదం. వడమాలపేట పాదిరేడు అరణ్యం వద్ద టీటీడీ ఉద్యోగులకు కేటాయించిన ఇళ్లస్థలాల లేఔట్ మరియు ఇతర అభివృద్ధి చార్జీలకు సంబంధించి రూ. 8.16 కోట్లు తుడాకు చెల్లించేందుకు ఆమోదం. ఈ మొత్తాన్ని టీటీడీ ఉద్యోగులు తిరిగి టీటీడీకి చెల్లిస్తారు. తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయంలో రూ. 3.89 కోట్లతో ఆధ్యాత్మికత ఉట్టిపడేలా అత్యంత సుందరంగా లైటింగ్ ఏర్పాటు చేసేందుకు అనుమతి మంజూరు చేసారు. అలిపిరి వద్దగల సప్త గోప్రదక్షిణ మందిరంలో గత ఏడాది నవంబరు 23వ తేదీ నుండి ప్రారంభమైన శ్రీ శ్రీనివాస దివ్యానుగ్రహ హెూమానికి భక్తుల నుండి విశేష స్పందన లభిస్తోంది. భక్తుల సౌకర్యార్థం శ్రీవాణి ట్రస్ట్ నుండి రూ. 4.12 కోట్లతో శాశ్వత యాగశాల నిర్మాణానికి ఆమోదం. ఇందుకోసం టీటీడీ బోర్డు సభ్యుడు శేఖర్‌రెడ్డి రూ. 1.38 కోట్లు విరాళంగా అందించేందుకు ముందుకువచ్చారరు. శ్రీలంకలోని కొలంబో సమీపంలో గల మయూరపతి, శ్రీ భద్రకాళి అమ్మన్ ఆలయ ట్రస్టు అధ్యక్షులు సుందరలింగం, అక్కడి పుట్టాలం జిల్లాలో శ్రీ వేంకటేశ్వరస్వామివారి ఆలయ నిర్మాణానికి అవసరమైన సలహాలు, సూచనలు టీటీడీ ఇస్తుంది. అదేవిధంగా శ్రీలంకలో శ్రీ వేంకటేశ్వర స్వామివారి కల్యాణోత్సవం నిర్వహించేందుకు నిర్ణయం తీసుకున్నారు. తిరుమలలో రోజు రోజుకు పెరుగుతున్న భక్తుల అవసరాలకు అనుగుణంగా ఎక్కువ సంఖ్యలో లడ్డూప్రసాదాల తయారీకి శ్రీవారి పోటులో అదనంగా మరో 15 మంది పోటు సూపర్‌వైజర్ల పోస్టుల ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపడానికి ఆమోదం. తిరుమల సప్తగిరి విశ్రాంతి భవనంలోని 1, 4వ బ్లాకుల ఆధునీకర ణకు రూ. 3.19 కోట్లు మంజూరుకు ఆమోదం తెలిపారు.. తిరుమలలోని పాపవినాశనం, ఆకాశగంగ, కుమారధార, పసుపుధార మరియు ఇతర ప్రాంతా ల్లోని 682 మోటార్ పంపు సెట్ల స్థానంలో కొత్త వాటిని ఏర్పాటు చేసేందుకు రూ. 3.15 కోట్లు మంజూరు చేసేందుకు ఆమోదించారు. తిరుమలలో వివిధ ప్రాంతాల్లో ఉన్న అతిథి భవనాలు, పీఏసీలలో ఎఫ్‌ఎంఎస్ సేవలను మరో మూడు సంవత్సరాలు పొడిగించాలని నిర్ణయం. తిరుపతిలోని శ్రీదేవి భూదేవి సమేత శ్రీ గోవిందరాజస్వామివారి ఉత్సవమూర్తులకు నూతన బంగారు కవచాల తయారీకి ఆమోదం. అదేవిధంగా రూ. 15 లక్షలతో రెండు తండ్లకు బంగారు మలాం వేసిన కాపర్ రేకులు ఏర్పాటు చేసేందుకు ఆమోదించారు. శ్రీ వేంకటేశ్వ రస్వామివారి చెల్లిగా ప్రసిద్ధి చెందిన తిరుపతిలోని శ్రీ తాతయ్యగుంట గంగమ్మ ఆలయంలో గతేడాది లాగే జాతర నిర్వహణకు రూ. 50లక్షలు మంజూరు చేసారు. టీటీడీ ఆస్థాన సిద్ధాంతి తంగిరాల వెంకటకృష్ణ పూర్ణప్రసాద్ సిద్ధాంతి పదవీ కాలాన్ని మరో మూడు సంవత్సరాలు పొడిగించ ెందుకు ఆమోదించారు. తిరుపతి హరే రామ హరే కృష్ణ రోడ్డులోని ఇన్‌కమ్ టాక్స్ గెస్ట్ హౌస్ వెనుక ఉన్న ఖాళీ స్థలంలో రూ. 7.51 కోట్లతో నూతన స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మాణానికి ఆమోదించారు. బాలబాలికల్లో ధార్మిక, నైతిక విలువలు పెంచడంలో భాగంగా సులభశైలిలో రూపొందించిన భగవద్గీతను తెలుగు, తమిళం, కన్నడ, హిందీ, ఇంగ్లీషు భాషల్లో 98 లక్షలు కాపీలు ముద్రిం చేందుకు రూ. 3.72 కోట్లు మం జూరుకు ఆమోదించారు. స్విమ్స్(శ్రీవేంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ)కు అనుబంధంగా ఉన్న శ్రీపద్మావతి జన రల్ ఆసుపత్రిలో మార్చి 1 నుండి జనరల్ మెడిసిన్, జనరల్ సర్జరీ, గైనకాలజీ, మానసిక వ్యాధులు, పీడియాట్రిక్స్ వంటి ప్రత్యేక విభాగాలతోపాటు జ్వరాలు, వాంతులు, విరేచనాలు లాంటి వ్యాధులకు కూడా ఇకపై ఆరోగ్యశ్రీ కార్డు ఉన్న రోగులకు నగదురహిత వైద్యసేవలను అందిం చేందుకు నిర్ణయించారు.టీటీడీలోని కాంట్రాక్టు, ఔట్సో ర్సింగ్,సొసైటీల్లోని సిబ్బం దికి ,వర్క్ కాంట్రాక్టు పరిధిలోని ఎఫ్‌ఎంఎస్, పారిశుద్ధ్యసిబ్బందికి తిరుమలలోని ఉద్యోగుల క్యాంటీన్‌లో రాయితీపై అల్పా హారం, భోజనం సదుపాయం కల్పించేందుకు ఆమోదించారు. తిరుమలలోని ఎస్వీ ఎంప్లాయిస్ క్యాంటీన్‌లో వంటశాల మరియు భోజన శాల విస్తరణకు రూ .8.15 కోట్లు, అవసరమైన వంట సామగ్రి కొనుగోలుకు రూ. 3 కోట్లు మంజూ రుకు ఆమోదం. అన్నప్రసాద విభాగంలో సూ పర్‌వైజరీ పోస్టుల కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపేందుకు ఆమోదం. కిం ది స్థాయి పోస్టులను కార్పొరేషన్ లేదా ఔట్సోర్సింగ్ ద్వారా నియామకానికి ఆమోదం.




### జీడీ నెల్లూరు వైసిపి అభ్యర్థిగా సీటు ఇస్తే

# గెలిచి చూపిస్తా : కొత్తపల్లి మణి

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:**తనకు గంగాధర నెల్లూరు నియోజకవర్గంలో వైసిపి టికెట్ కేటాయిస్తే అత్యధిక మెజార్టీతో గెలిచి చూపిస్తానని జీడీ నెల్లూరు నియోజకవర్గం ఎస్ఆర్ పురం మండలం కటికపల్లి గ్రామానికి చెందిన కొత్తపల్లి మణి మీడియాను ఆశ్రయించారు. సోమవారం స్థానిక ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కొత్తపల్లి మణి మాట్లాడుతూ జిల్లా, రాష్ట్రస్థాయిలో ఉత్తమ సర్పంచిగా అవార్డు అందుకున్నట్లు తెలిపారు. 25 సంవత్సరాలగా ప్రజాసేవలో ఉన్నానని గతంలో దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి తనకు జీడీ నెల్లూరు స్థానాన్ని ఇస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. 2024 ఎన్నికల్లో తనకు జీడీ నెల్లూరు అసెంబ్లీ టికెట్ ఇస్తే నియోజకవర్గంలో తనకున్న బంధువర్గం, ప్రజాభిమానంతో విజయం సాధిస్తాం అన్నారు. తాను విద్యార్థి నాయకుడిగా కాంగ్రెస్ పార్టీ, వైకాపాలో ఉంటూ నియోజకవర్గంలో వైకాపా అభివృద్ధి కోసం అనేక కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. 2004 సంవత్సరంలో రాజశేఖర్ రెడ్డి అమలు చేసిన అభివృద్ధి పథకాలకు ఆకర్షితుడై కాంగ్రెస్ పార్టీలో చేరానని, 2009 లో జిల్లా ఎస్సీ సెల్ కన్వీనర్ గాను సేవాదళ్ కార్యదర్శి గాను పనిచేసినట్లు తెలిపారు. జగన్మోహన్ రెడ్డి పార్టీ స్థాపించిన తర్వాత ఆ పార్టీలో క్రియాశీలక సభ్యుడిగా ఉంటూ ప్రభుత్వ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను విస్తృతంగా జనంలో ప్రచారం చేసి అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాలు అందేలా చేసినట్లు చెప్పారు. రాష్ట్రంలోనే మొట్టమొదటిసారిగా వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను ఎస్ఆర్ పురం మండలంలో ఘనంగా నిర్వహించినట్లు తెలిపారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి అనేక ప్రజా సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించడంతోపాటు ఎస్సీ ఎస్టీ మైనారిటీల అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారని ఈ మేరకు ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీలకు 60 శాతం సీట్లు కేటాయించడంతో పాటు డిప్యూటీ సీఎం పోస్టును కూడా ఇవ్వడం ఎస్సీ సామాజిక వర్గానికి గౌరవించారని తెలిపారు.

## ఎన్నికల వేళ....ఫోన్ కాల్ మోత...

పెనుమూరు, మేజర్‌న్యూస్:ఏమయ్యా..... నీ ఫోన్ అప్పటినుంచి మొగుతూనే ఉంది... కాస్త తీయయ్యా.... నాకెవరు ఫోన్ చేస్తారే.... ఏదైనా కంపెనీ కాల్ అయి ఉంటుంది.. కాదండి ...ఇది మామూలు ఫోన్ నెంబర్ లా ఉంది... ఏది ఇలా ఎట్రా....హలో ఎవరండీ...అవతల నుండి.. నేను మీ జగన్మోహన్ రెడ్డిని,.. నేను మీ చంద్రబాబు నాయుడు ని,..... నేను మీతో మాట్లాడుతున్నాను... మీ నియోజకవర్గంలో..... నీ అభ్యర్థిగా కావాలనుకుంటున్నారా.....? అయితే ఒకటి నొక్కండి.... వద్దనుకుంటే నోటా కోసం రెండు నెంబర్ ని నొక్కండి..... సరిగ్గా అర్థం కాకపోతే మళ్లీ వినాలనుకుంటే జీరో నొక్కండి.... అంటూ ఫోన్ పెట్టేసాడు. ఏమైంది మామ.... అలా నోరు వెళ్ళబెట్టుకుని నిలబడి ఉండిపోయావు... ఎవరు ఫోన్లో మాట్లాడింది....? మన సీఎం.... గారు...? అవునా నిజమేనా.....! అవునే.... తమ అభ్యర్థిని..... ఎవరిని పెట్టాలని మమ్మల్ని అడుగుతున్నారు...! ఓహో అదే ఆ సంగతి.... అవునా ఇందాక నాకు కూడా ఫోన్ వచ్చిందండోయ్..... మా పుట్టిల్లు కుప్పం కదా... వాళ్లకి నా నెంబర్ ఎలా వెళ్లిందో తెలియదు గానీ... అక్కడి నాయకుడు అంట.. ఈసారి ఎన్నికల్లో నన్ను బలపరచమంటూ... ఏదో చెప్పుకుంటూ పోయాడు. ఇది ఇప్పుడు ఏపీలో.. ప్రతి ఇంట మోగుతున్న ఫోన్ కాల్స్, బిజీ.... బిజీ... ఉన్న సమయాల్లోనూ, ట్రాఫిక్ ఇబ్బందుల్లోనూ.... ఇలాంటి కాల్స్ తో ప్రజలు ను తీవ్రంగా చిరాకు తెప్పిస్తున్నాయి. అధికార, ప్రతిపక్షాల పార్టీల అధినేతల దగ్గర నుండి. నియోజకవర్గ నాయకుడి వరకు ఇప్పుడు ఇదే సిస్టంలో ట్రెండ్ ఫాలో చేస్తున్నారు. ఫోన్ కాల్ రికార్డులతో అభ్యర్థి ఎంపిక నుండి, ఓటు వేయాలని అభ్యర్థించే వరకు కాల్స్ డేటాను కుప్పలు తిప్పలుగా వస్తున్నాయని. ప్రజ వాపోతున్నారు. నియోజకవర్గంలో ఎమ్మెల్యే అభ్యర్థి తరపున అధిష్టానం పార్టీ నాయకుల వాయిస్ ఆల్ రికార్డ్స్ మెసేజ్లను పంపుతున్నట్టు తెలుస్తుంది. ఇది ఇలా ఉండగా తెలుగుదేశం పార్టీ అధినేత తొలి జాబితాలో సీట్లు దక్కించుకున్న నియోజకవర్గాలలో ఎమ్మెల్యేల అభ్యర్థుల జాబితా విడుదలైన తరుణంలో అధిష్టానం నుండే ఎన్నికలు అయ్యే వరకు ప్రతివారం సర్వే చేస్తానని అభ్యర్థుల పనితీరు బాగా లేదని తేలితే అభ్యర్థులను మార్చేందుకు కూడా వెనకాడ పోమని పార్టీ అధిష్టానం స్పష్టం చేస్తుంది. ఇలా ఫోన్స్ కాల్ ద్వారా ప్రజాప్రాయాలను సేకరిస్తున్నారు. ఒకవేళ అభ్యర్థులు ఫోన్ కాల్స్ ఆప్షన్స్ చేయకపోతే మళ్లీ మళ్లీ కాల్స్ చేయడంతో తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారు. అందుబాటులో ఉన్న టెక్నాలజీలో ఉపయోగించడంలో తప్పులేదు గాని.. ఎడతెరిపి లేకుండా.. వచ్చేలాంటి కాల్స్ వల్ల కొందరికి అర్జెంటుగా వచ్చే కాల్స్ కూడా మిస్ అయ్యే అవకాశం ఉంది. ఏపీలో ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో వారం రోజులుగా ఫోన్ కాల్స్ మెసేజ్లు విపరీతంగా పెరిగాయి. దీనివల్ల టెలికాం సంస్థలకు ఇవి కోట్లు లో డబ్బులు కురిపిస్తూ ఉండగా, ప్రజలకు మాత్రం కాస్త ఇబ్బందిగానే మారినట్లు విమర్శలు వినిపిస్తున్నాయి. పార్టీలకు సంబంధం లేకుండా జీవన విధానంలో బిజీబిజీగా ఉంటున్న వ్యాపారస్తులు, సామాన్య మధ్యతరగతి ప్రజలు మాత్రం ఫోన్ ఎత్తినప్పుడల్లా.., మనకు ఇదేమి బాధ రా బాబు అంటూ పెదవి వివరిస్తున్నారు.

### శ్రీవారి సేవలో పలువురు ప్రముఖులు

**తిరుమల, మేజర్‌న్యూస్:**తిరుమల శ్రీవారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. సోమవారం ఉదయం విఐపీ విరామ సమయంలో స్వామి వారి సేవలో వైకాపా ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ,టీటీడీ మాజీ ఈవో ఎం జి గోపాల్‌లు పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. రంగనాయకుల మం డపంలో వేదపండితులు వేదాశీర్వచనం అందించారు.

## ఓటర్ మహాశయులకు విజ్ఞప్తి...

**మీ ఓటే మీ ఆయుధం...**
**మీ ఓటుని అమ్ముకోవద్దు...**
**జీవితాన్ని తాకట్టు పెట్టవద్దు.**




**తిరుపతి(మేజర్ న్యూస్):** రానున్న రెండు నెలల్లో ఐదు సంవత్సరాలకు ఒకసారి మన తలరాతను మార్చే మహత్తరమైన అవకాశం రానుంది. సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న ఈ నేపథ్యంలో ప్రధాన పార్టీలన్నీ వారి వారి అభ్యర్థులను ప్రకటించారు. అభ్యర్థులను ప్రకటించడంతో రాజకీయం వేడి పుంజుకుంది. రాజకీయ నాయకులు ఐదు సంవత్సరాల పాటు రాజకీయ చతురతను ప్రదర్శించారు కానీ ఇప్పుడు రాజకీయ చతురతను ప్రదర్శించడానికి ఓటర్లైన మీకు అవకాశం వచ్చింది. మీరు ఎవరిని ఎన్నుకున్నా మీ ఓట్లను అమ్ముకోకుండా మీ మనస్సాక్షికి లోబడి తగిన అభ్యర్థిని ఎన్నుకోండి. ఐదు సంవత్సరాల తర్వాత వచ్చిన ఈ అవకాశాన్ని మీరు తగిన విధంగా వినియోగించుకోకుంటే మీ భవిష్యత్తును మీ భావితరాల భవిష్యత్తును తాకట్టు పెట్టినట్లే. కాబట్టి పునరాలోచించి అభ్యర్థులను ఎన్నుకునేట ప్పుడు జాగ్రత్త పడండి. రాజకీయ నాయకులు ఇచ్చే మోసపూరితమైన వాగ్దానాలకు లోబడకండి. ఏ అభ్యర్థిని ఎన్నుకున్న తగిన విధంగా బేరీజు చేసుకొని ఎవరు ఎట్లాంటి వారో ఒక అంచనాకు వచ్చి ఎన్నుకోండి. రాజకీయ నాయకులు కొందరు ప్రజలకు మేలు చేసేది గోరంత చెప్పుకునేది కొండంతగా ఉంటుంది వాటిని చూసి మోసపోవద్దు. స్వలాభం కొంత మానుకొని అందరికీ మేలు చేసే అభ్యర్థిని ఎన్నుకోండి. అందుకే అభ్యర్థులను ఎన్నుకునే విధానంలో కుల, మత, ప్రాంతీయ అభిమానాలకు అతీతంగా అభ్యర్థులు ఎన్నుకొని మీకు మీరు న్యాయం చేసుకోండి.కాబట్టి ఓటరు మహశయ ఆలోచించు నీ ఓటు అనే ఆయుధాన్ని వినియోగించు.

### కుప్పంకు కృష్ణా జలాలు అందించే కార్యక్రమంలో

## జిల్లా యంత్రాంగాన్ని భాగస్వామ్యం చేసిన ముఖ్యమంత్రికి ధన్యవాదాలు : జిల్లా కలెక్టర్



**శాంతిపురం, మేజర్‌న్యూస్:**కుప్పంకు కృష్ణా జలాలు అందించే బృహత్తర కార్యక్రమంలో జిల్లా యంత్రాంగాన్ని భాగస్వామ్యం చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్.జగన్ మోహన్ రెడ్డికి ధన్యవాదాలని జిల్లా కలెక్టర్ ఎస్.షణ్మోహన్ తెలిపారు.సోమవారం కుప్పం బ్రాంచ్ కెనాల్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి కుప్పం నియోజకవర్గంలో పర్యటించిన ముఖ్యమంత్రి వై.యస్. జగన్ మోహన్ రెడ్డి రామకుప్పం, శాంతిపురంలో పర్యటించారు.ఈ పర్యటన లో ముఖ్యమంత్రి రామకుప్పం మండలం రాజ్ పేట్ వద్ద కుప్పం బ్రాంచ్ కెనాల్ ను ప్రారంభించి జాతికి అంకితం చేశారు. అనంతరం శాంతిపురంమండలం గుండిశెట్టిపల్లి వద్ద బహిరంగ సభలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎస్. షణ్మోహన్ ప్రారంభోత్సవ ఉపన్యాసం ఇస్తూ హంద్రీ నీవా ప్రాజెక్టు రెండవ దశలో భాగంగా 123 కి.మీల కుప్పం బ్రాంచ్ కెనాల్ నిర్మాణం పూర్తి చేసి 110 చెరువుల కు సాగు నీరు, 4 లక్షల మందికి త్రాగునీరు అందించే బృహత్తర కార్యక్రమంలో జిల్లా యంత్రాంగాన్ని భాగస్వామ్యం చేసిన జిల్లా యంత్రాంగం తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నామని,ఈ ప్రాజెక్టు పూర్తి కావడానికి సహకరించి భూములు ఇచ్చిన రైతులకు ప్రత్యేక ధన్యవాదాలను తెలిపారు.హంద్రీ –నీవా కాలువ పూర్తి కావడం తో కుప్పం ప్రాంతం సస్యశ్యామలం కావడంతో పాటు పారిశ్రామికం గా అభివృద్ధి సాధిస్తుందని ఆశిస్తున్నానని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కె.నారాయణస్వామి,రాష్ట్ర అటవీ,విద్యుత్,పర్యావరణ, శాస్త్ర సాంకేతిక, భూగర్భ గనుల శాఖ మంత్రి డా. పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, రాష్ట్ర సాంస్కృతిక వ్యవహారాల, పర్యాటక, క్రీడలు, యువజన శాఖ మంత్రి ఆర్. కె రోజా, జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు, జెడ్పి ఛైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు, రాజంపేట,చిత్తూరు పార్లమెంటు సభ్యులు పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డి, ఎన్. రెడ్డప్ప, ఎమ్మెల్సీలు భరత్, సిపాయి సుబ్రహ్మణ్యం, పలమనేరు, తంబళ్లపల్లి శాసన సభ్యులు వెంకటేగౌడ్, ద్వారకనాథ రెడ్డి, జలవనరుల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శశిభూషణ్ కుమార్, జిల్లా కలెక్టర్ ఎస్. షన్మోహన్,ఎస్ పి జాషువా,జే సి పి. శ్రీనివాసులు, రాష్ట్ర పాల ఏకిరీ కార్పొరేషన్ ఛైర్మన్ కుమార రాజా,పి కే యం ఉడా ఛైర్మన్ వెంకటరెడ్డి యాదవ్,వన్నెకుల క్షత్రియ కార్పొరేషన్ ఛైర్మన్ వనిత, ఐసిడిఎస్ జోనల్ ఛైర్మన్ శైలజా రెడ్డి,డి సి సి బి ఛైర్మన్ రెడ్డెమ్మ, రెస్కో ఛైర్మన్ సెంథిల్ కుమార్, జిల్లా అధికారులు,పాల్గొన్నారు.

### ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన జీవనజ్యోతి బీమా యోజన,,

**రామచంద్రపురం,మేజర్ న్యూస్**

భారతీయ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా .రామాపురం బ్రాంచ్. వారి ఆధ్వర్యంలో నడవలూరు విలేజ్, నేనూరు విలేజ్ , %జ%. రామాపురం సెంటర్ నందు ఆర్థిక అక్షరాస్యత ఎం.వి రూరల్ ఫోక్ ఆర్ట్ ఆర్గనైజేషన్ కళాజాత వారు బ్యాంకు పథకాలపై బ్యాంకు స్కీమ్స్ పై ముఖ్యంగా సామాజిక భద్రత పథకాలు ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన ప్రధానమంత్రి జీవనజ్యోతి భీమా యోజన అటల్ పెన్షన్ యోజన జీరో అకౌంట్ నగతురహిత లావాదేవీలు సైబర్ మోసాల పట్ల జాగ్రత్త వహించాలి అనేటువంటి అంశాన్ని ప్రజలకు అర్థమయ్యే రూపకంగా మాటల ద్వారా పాటలు ద్వారా మ్యాజిక్ షో ద్వారా తెలియజేశారు ఈ కార్యక్రమంలో బ్యాంకు మేనేజర్ . లలిత.ఫీల్డ్ ఆఫీసర్. కిషోర్ బాబు. క్యాషియర్. వరప్రసాద్ రెడ్డి. అటెండర్ నారాయణస్వామి.కళాజాత బృందం సభ్యులు వినోద్ మెజీషియన్ చిరంజీవి సింగర్ విజయ్ డప్పు ప్లేయర్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు

### శ్రీశైల మల్లన్న సేవలో

## ఏకవీర సేవా ఫౌండేషన్ వ్యవస్థాపకులు ప్రతాప్ స్వామీజీ



**రామచంద్రపురం,మేజర్ న్యూస్...**శ్రీశైలం శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి అమ్మవార్లను పూజ్యశ్రీ ప్రతాప్ స్వామీజీ దర్శించుకున్నారు. ఆలయం వద్దకు విచ్చేసిన స్వామీజీకి దేవస్థానం అధికారులు స్వాగతం పలికారు. శ్రీ స్వామి అమ్మవార్లను దర్శించుకున్న అనంతరం ఆలయంలోని ఆశీర్వచనం మండపంలో అర్చకులు, వేదపండితులు వేదాశీర్వచనం వల్లించి దేవస్థానం అధికారులు శాలువాతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## విద్యార్థులకు పోస్టర్ మేకింగ్ పై పోటీలు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:**జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలో ఎన్ఎస్ఎస్ యూనిట్ 22 ద్వారా విద్యార్థులకు టెక్నాలజీలో యువత సాధికారత అని అంశంపై పోస్టర్ మేకింగ్ పోటీలు నిర్వహించారు. ఇందులో భాగంగా సోమవారం వివిధ పాఠశాలల విద్యార్థులకు వ్యాసరచన పోస్టర్ల తయారీ పోటీలను నిర్వహించారు. ఈ పోటీలకు విశ్వవిద్యాలయం లోని వివిధ విభాగాలకు సంబంధించిన 100 మంది విద్యార్థినిలు పాల్గొన్నారు, ఈ పోటీలు హోం సైన్స్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు మానిటర్లుగా చురుకుగా పాల్గొని పోటీలను విజయవంతంగా చేశారు. ఇందులో విజేతలను జ్యూరీ కమిటీ నిర్ణయిస్తుంది. విజేతలకు ఈనెల 28 జాతీయ సైన్స్ దినోత్సవం రోజున విశ్వవిద్యాలయంలో బహుమతులను అందజేస్తారు. యువత సాధికారత, సాంకేతికంగా ముందుకు సాగాలని ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ ఎం విద్యావతి హోమ్ సైజ్ విభాగ్యపతి డాక్టర్ బిందులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హోం సైన్స్ విభాగాధిపతి డాఎం వి. బిందు, జాతీయ సేవ విభాగం కోఆర్డినేటర్ ప్రో.ఎం. విద్యావతి, ప్రోగ్రాం ఆఫీసర్స్ డా. జి. శిరీష, డా. ఎస్. శాంతి డా వి. భార్గవి రెడ్డి, ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్, అధ్యాపకులు పాల్గొన్నారు.

## గుడిశెట్టి పల్లి నుండి రేణిగుంటకు బయలుదేరిన సీయం జగన్





శాంతిపురం, మేజం న్యూస్:ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్. జగన్మోహన్ రెడ్డి చిత్తూరు జిల్లాలో ఒక్క రోజు పర్య టనలో భాగంగా, సోమవారం కుప్పం నియోజక వర్గం,రా మకుప్పం వద్ద హంద్రీ నీవా సుజల స్రవంతి కృష్ణ జలాలను కుప్పం నియోజకవర్గం లోని ప్రజలకు త్రాగునీరు, సాగునీరు విడుదల చేసి అనంతరం గుడిశెట్టిపల్లి వద్ద నిర్వహించిన బహిరంగ సభలో పాల్గొని, అనంతరం హెలీప్యాడ్ వద్ద ఏర్పాటు చేసిన ప్రత్యేక శిబిరం నందు ఉన్న అనారోగ్యంతో బాధపడుతున్న వారి సమస్యలువిని,ప్రజా ప్రతినిధులు, వైఎస్సార్ సీపీ నాయకులను కలసి తిరిగి మధ్యాహ్నం 3.05 గంటలకు శాంతిపురం మండలం, గుడిశెట్టి పల్లి హెలీప్యాడ్ నుండి రేణిగుంట విమానాశ్రయానికి బయలుదేరిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్ రెడ్డికి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కె.నారాయణ స్వామి, డి ఐ జి.అమ్మిరెడ్డి, జిల్లా కలెక్టర్ సగిలి షన్మోహన్,ఎస్పీ.జాస్వా, జడ్పీ చైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు, ఎమ్మెల్సీలు భరత్,సిపాయి సుబ్రహ్మణ్యం, పలమనేరు ఎమ్మెల్యే యన్.వెంకటే గౌడు, జెసి.పి .శ్రీనివాసులు, డ్వామాపిడి. యన్.రాజశేఖర్, డిప్యూటీ కలెక్టర్లు మధుసూన్ రెడ్డి, శివయ్య, డీఎల్ డిఓ.రవికుమార్,ప్రజా ప్రతినిధులు తదితరులు ముఖ్యమంత్రి కి సాదర వీడ్కోలు పలికరు.ముఖ్యమంత్రి వెంట ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి దనంజయ రెడ్డి,రాష్ట్ర విద్యుత్, అటవీ,గనులు భూగర్భ శాఖ మంత్రి డాక్టర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు, రాజంపేట పార్లమెంట్ సభ్యుడు పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి రేణిగుంటకు బయలుదేరి వెళ్లారు.

## అన్నపూర్ణ సమేత అత్తి కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయంలో పూజలు



**కార్వేటినగరం, మేజర్న్యూస్ :**కార్వేటనగరం పంచాయతీ గుండు గురు స్వామి వీధిలో వెలసిన అన్నపూర్ణ సమేత అత్తి కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయంలో అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు, నగరం చెరువు వద్ద వెలిసిన శిష్ట సౌందర్యవల్లి సమేత సదాశివేశ్వర స్వామి ఆలయంలో పాలాభిషేకం నిర్వ హించారు ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్ధ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రీ కొండ మల్లేశ్వరి స్వామి సన్నిధిలో జర్నలిస్టులుద



**వెదురుకుప్పం, మేజర్న్యూస్** :మండలంలోని మాంబేడు పం చాయతీ పరిధిలోని డిఆర్ అండ్ కండ్రిగ గ్రామ సమీపంలో వెలసి ఉన్న శ్రీ జ్ఞాన ప్రసూనాంబ శ్రీ కొండ మల్లేశ్వరి స్వామి సన్నిధిలో వెదురుకుప్పం జర్నలిస్టులు పన్నూరు రవి, పి రఘునాథరెడ్డిలు స్వామివారిని దర్శించుకున్నారు. స్వామి వారికి అభిషేక పూజలు చేశారు. కార్యనిర్వకులు స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు. భక్తులకు తీర్ధ ప్రసాదాలు అందజేశారు. భక్తులు పంచముఖ ఆంజనే యస్వా మిని దర్శించుకున్నారు. మధ్యాహ్నం అన్నమయ్య కీర్తనలతో భక్తులను అలరింపజేశారు.

## విద్యార్థులు శాస్త్రీయ పరిజ్ఞానాన్ని అలవర్చుకోవాలి



**వెదురుకుప్పం, మేజర్న్యూస్ :**విద్యార్థులలో అంతర్గతంగా దాగివున్న శాస్త్రీయ పరిజ్ఞానంతో పాటు వారిలోని ఉన్నటువంటి నాయకత్వ లక్షణాలును అలవర్చుకోవాలని వెదురు కుప్పం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ సోమవారం వేస్ట్ వాటర్బిలిటీ అండ్ బేవరేజ్ బాటిల్స్ టు రెడ్యూస్ ప్లాస్టిక్ పొల్యూషన్ ప్రాజెక్ట్ లో జిల్లాస్థాయిలో మూడవ ఉత్తమ ప్రాజెక్టుకు ఎన్నికైన విద్యార్థులను ఆయన అభినందించారు అనంతరం ఆయన మాట్లాడుతూ నిత్యజీవితంలో సమస్యలను పరిష్కరించుకోవడానికి, సమాజానికి ఉపయోగపడే విధంగావ్యవస్థాపక మరియు యాజమాన్య పద్ధతులను అభివృద్ధి పరచడానికి జిల్లాలో ఎంటర్ ప్రెన్యు వియల్ మైండ్ సెట్ డెవలప్మెంట్ కార్యక్రమాన్ని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యాశాఖ గత కొన్ని సంవత్సరాలుగా ప్రభుత్వ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థులకు, ఒక ఉపాధ్యాయునిచే ప్రతి వారానికి ఒక రోజు చొప్పున శిక్షణ నిర్వహించడం జరిగిందన్నారు. పై విధంగా శిక్షణ పొందిన విద్యార్థులను జిల్లా స్థాయి ఎంటర్ ప్రెన్యు వియల్ఎక్స్ పో కార్యక్రమానికి వారు తయారు చేసిన ప్రాజెక్టులను రప్పించి వాటిలో ఉత్తమ, అత్యుత్తమ ప్రాజెక్టులను ఎన్నిక చేసి రాష్ట్రస్థాయిలో నిర్వహించే ఎంటర్ ప్రెన్యు వియల్ఎక్స్ పో కార్యక్రమాన్నీ చిత్తూరులో నిర్వహించారు. ఇందులో భాగంగా లివెదురుకుప్పం మండలానికి చెందిన జడ్పీహెచ్ఎస్ వెదురుకుప్పం, విద్యార్థులు పి హిందూ, ఎన్ నవ్యలు ప్రదర్శించిన వేస్ట్ వాటర్బాటిల్స్ అండ్ బేవరేజెస్ బాటిల్స్ టు రెడ్యూస్ ప్లాస్టిక్ పొల్యూషన్ అనే ప్రాజెక్టు మూడవ ఉత్తమ ప్రాజెక్ట్ గా ఎంపిక అయిందన్నారు.ఈ సందర్భంగా లిగైడ్ టీచర్ గా వ్యవహరించిన పాఠశాల జీవశాస్త్ర ఉపాధ్యాయులు దైవశిఖామణి ని మరియు విద్యార్థులనులి ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయ బృందం మరియు గ్రామస్తులు అభినందనలు తెలియజేశారు.

## బిజెపి నిధులతో వైసిపి సోకులా.?

### కేంద్ర పథకాలను రాష్ట్ర పథకాలని చెప్పడం సరికాదు : ముని సుబ్రహ్మణ్యం



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్న్యూస్ :** కేంద్రంలోని బిజెపి పథకాలను రాష్ట్రంలోని వైసిపి ప్రభుత్వం తమ పథకాలను చెప్పుకోవడం సరికాదని బిజెపి రాష్ట్ర కార్యదర్శి, ప్రజాపోరు కన్వీనర్ ఎస్.ముని సుబ్రమణ్యం విమర్శించారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి పిలుపుమేరకు, వైసీపీ ప్రభుత్వ వైఫల్యాలు, ప్రజా వ్యతిరేక విధానాలు ఎండగడుతూ కేంద్ర ప్రభుత్వ ప్రజా సంక్షేమ కార్యక్రమాలను ప్రజల వద్దకు తీసుకువెళ్లే ప్రజా పోరు యాత్రను కొనసాగిస్తున్నారు. కార్యక్రమంలో భాగంగా సోమవారం తిరుపతి అసెంబ్లీ పరిధిలోని మున్సిపల్ పార్క్, తిరుమల బైపాస్ రోడ్ల, నంది సర్కిల్ కపిలితీర్థం తదితర ప్రాంతాలలో ప్రజా పోరు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ముని సుబ్రమణ్యం మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం బడుగు బలహీన వర్గాలకు అండగా నిలుస్తూ సంక్షేమ పథకాలను అందజేస్తుంటే వాటికి తమ పథకాలు అని చెప్పుకోవడం బిజెపి నిధులతో వైసిపి సోకులా అని ప్రశ్నించారు. బిజెపి పథకాలను ప్రజలకు ప్రజా పోరు ద్వారా తెలియజేస్తున్నామని చెప్పారు. కేంద్రం ఇస్తున్న అన్ని పథకాలను తమవే అని చెప్పుకోవడం వైసీపీ ప్రభుత్వానికి చెల్లిందని ఎద్దేవా చేశారు. తిరుపతి నగరంలో ప్రజల కోసం బిజెపి ప్రభుత్వం నిధులను కేటాయిస్తే కనీసం అందులో మోడీ పేరు కూడా లేకుండా సీఎం జగన్ ఫోటోలతో ప్రచారం చేయడం దుర్మార్గమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిధులతో ఏ అభివృద్ధి పనులు చేశారో, అందులో కేంద్ర ప్రభుత్వం నిధులు ఎంతో చెప్పే ధైర్యం వైసిపి నాయకులు ఉందా అని ప్రశ్నించారు. ప్రకృతి వనరులను దోచుకుంటూ వైసిపి నాలుగున్నర ఏళ్ల పాలనలో ప్రజలకు నరకం చూపించారని ఆరోపించారు. దోచుకుంది చాలు ఇక వెళ్లిపోవడానికి సిద్ధంగా ఉండాలని వైసిపి నేత నాయకులకు సూచించేందుకే సిద్ధమని బోర్డులను ఏర్పాటు చేశారన్నారు. రానున్న ఎన్నికల్లో ప్రజలు బిజెపికి అండగా నిలిచి రాష్ట్రానికి సంక్షేమ బాటలు వేయాలని, దీనికోసం ప్రజలందరూ బిజెపికి ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ ప్రజాపోరు యాత్రలో బిజెపి నాయకులు భాను ప్రకాష్ రెడ్డి, వరప్రసాద్, పొనగంటి భాస్కర్, పెనుబాల చంద్రశేఖర్, గూండాల నాయక్, మల్ల కుప్పం శేఖర్, నరసింహ యాదవ్, యోగ, జల్లి మధుసూదన్, డాక్టర్ దగ్గుబాటి శ్రీహర్రావు, జీవన్ రాయల్, కొండేటి ప్రేమ్ కుమార్, జనార్దన్ రెడ్డి, మురళీ, జయరామ్, ప్రభాకర్, తేజ, సుబ్బు యాదవ్, పార్థసారథి, రవి ప్రసాద్, కొదండయ్య, పాల్గొన్నారు.

## బలిజలకు రాజకీయ పార్టీలు తీవ్ర అన్యాయం చేశాయి : ఓ ఎం రామదాసు



ర్యాలీగా వస్తున్న బలిజ సంఘం నాయకులు, బలిజ కులస్తులు

**చిత్తూరు అర్బన్ మేజర్ న్యూస్:** సార్వత్రిక ఎన్నికల అభ్యర్థుల కేటాయింపులో బలిజ కులస్తులకు తీవ్ర అన్యాయం జరిగిందంటూ బలిజ సంఘం నాయకులు రాజకీయ పార్టీల పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం స్థానిక నాగయ్య కళాక్షేత్రంలో గల శ్రీకృష్ణదేవరాయల విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి అక్కడి నుండి గాంధీ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహిం చారు. గాంధీ విగ్రహం ఎదుట అధికార ప్రతిపక్ష పార్టీలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. జనాభాలో అత్యధికంగా ఉన్న బలిజలకు సీట్లు కేటాయించకుండా వైకాపా, తెలుగుదేశం పార్టీలు తీవ్ర అన్యాయం చేసిం దంటూ బలిజ సంఘం నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తారు. బలిజలను గుర్తించాలని కోరుతూ నిరాహార దీక్షలకు పూనుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బలిజ సంఘం నాయకులు పూలచంద్ర,, నందగోపా ల్తో పాటు చిత్తూరు నియోజకవర్గ పరిధిలోని బలిజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సీఎంను కలిసిన విసి, రిజిస్టర్

### 100 కోట్లు నిధులు మంజూరుపై హర్షం వ్యక్తం చేసిన సీఎం జగన్



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ డి.భారతి, రిజిస్టర్ ఎన్ రజిని కలిశారు. ఈ మేరకు సోమవారం కు ప్పం పర్యటన నిమిత్తం రేణిగుంట విమానాశ్రయానికి చే రుకున్న సీఎం జగన్ను వీసి భారతి, రిజిస్టర్ రజినిలు పుష్పగుచ్ఛం అందజేసి మర్యాదపూర్వకంగా కలిసి మాట్లా డారు. శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయానికి పీఎం ఉషా పథకం ద్వారా 100 కోట్లు నిధులు మంజూరు అ వడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ యూనివర్సిటీ వైస్-ఛా న్సలర్ ప్రొఫెసర్ డి భారతి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎన్ రజ ని లను అభినందించారు.

## డి.ఆర్.అరుణ కుమారికి డాక్టరేట్ ప్రధానం



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్న్యూస్** :శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయం ఫార్మసీ విభాగం పరిశోధన విద్యార్థి డి.ఆర్.అరుణ కుమారి మహిళా వర్సిటీ డీన్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఆచార్య జీవన జ్యోతి ఒక ప్రకటనలో తెలిపారు. ఆ విభాగ ఆచార్యులు వై.ఇందిరా ముజీబ్ పర్యవేక్షణలో స్టడీస్ ఆన్ డెవలప్మెంట్ ఆఫ్ బ్రెయిన్ టార్గెటెడ్ డ్రగ్ డెలివరీ సిస్టమ్స్ ఆఫ్ సెలెక్టెడ్ సిఎన్ఎస్ డ్రగ్స్ అనే అంశం పై పరిశోధన గ్రంథాన్ని వర్సిటీకి సమర్పించినట్లు ఆమె వెల్లడించారు. ఇందుకుగాను అరుణ కుమారికి డాక్టరేట్ ప్రధానం చేసినట్లు చెప్పారు. అరుణ కుమారికి డాక్టరేట్ రావడం పట్ల పలువురు ఆచార్యులు, పరిశోధకులు, బంధుమిత్రులు శుభాకాంక్షలు తెలిపారు.

## ఆక్రమణల తొలగింపు

**కార్వేటినగరం, మేజర్న్యూస్ :**కార్వేటినగరంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు ఆక్రమణదారులు వేసుకున్న అక్రమ పూరి పాకలను రెవెన్యూ అధికారులు సోమవారం కూల్చివేశారు. కళాశాల స్థలం కబ్జా పేరు మీద వచ్చిన న్యూస్ పేపర్ రెవెన్యూ యంత్రాంగం కదిలింది. ఈ సందర్భంగా తహసీల్దారు పుష్పకుమారి కళాశాల స్థలంలో ఆక్రమణదారులతో మాట్లాడుతూ కళాశాల కు సంబంధించినా స్థలంలో అక్రమంగా నిర్మాణాలు, గుడిసెలు వేయరాదని గుర్తు చేశారు. అలాగే కళాశాల లో సరిహద్దులు నిర్ణయించామని, కళాశాల స్థలంలో కాంపౌండు గోడను నిర్మించుకోవాలని ప్రిన్సిపాల్ డాక్టర్ విజయులు రెడ్డికి చెప్పారు. ఇతరుల స్థలాలలో అక్రమంగా నిర్మాణాలు చేపట్టడం, దానిని ఆక్షేపించినా వారిపై దౌర్జన్యాలు పూనుకుంటే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం రెవెన్యూ సిబ్బంది కళాశాల స్థలంలో అక్రమణదారులు వేసుకున్న తాత్కలిక కొయ్యలను తీసివేశారు. తహసీల్దారుతో పాటు సర్వేయర్, కళాశాల సిబ్బంది ఉన్నారు.

## గౌరవ ప్రధానార్చకులు రమణదీక్షితులను ఉద్యోగం నుండి తొలగింపు



**తిరుమల, మేజర్న్యూస్:**టీటీడీ అధికారులు, పాలకమండలి, జియ్యంగార్లు, అర్చకులతోపాటు అహోబిల మఠం పై నిందారోపణలు చేసిన గౌరవ ప్రధానార్చకులు రమణ దీక్షితులను ఉద్యోగం నుండి తొలగించాలని బోర్డు తీర్మానించారు.

# అక్రమ సంపాదనతో అందలం కోసం చెవిరెడ్డి ఆరాటం!

- వేల కోట్లు నల్లధనంతో నిండిపోతున్న ఎమ్మెల్యే ఖజానా
- సిఎం జగన్ మద్యం ఆదాయం తాకట్టు పెట్టి రూ.40వేల కోట్లు అప్పు
- చంద్రగిరి టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని విమర్శలు



**తిరుచానూరు, మేజర్‌న్యూస్:** వ్యాపారమే రాజకీయంగా.. తాయిలాలే పెట్టుబడిగా పెట్టి రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి నియోజకవర్గాన్ని, అభివృద్ధిని విస్మరించారని చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీ పార్లమెంటు అధ్యక్షుడు, చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని విమర్శలు గుప్పించారు. అక్రమ సంపాదనతో మరోసారి అందలం ఎక్కాలని ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ఆరాట పడుతున్నారని ఆరోపించారు. సోమవారం "మీ ఇంటి వద్దకు మీ పులివర్తి నాని", "బాబూ ఘూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ" కార్యక్రమంలో భాగంగా తిరుపతి రూరల్ మండలం, తిరుచానూరు పంచాయితీలో పర్యటించారు. ఇంటింటికి తిరుగుతూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఆయనకు ఘన స్వాగతం పలికారు. రెండు సార్లు నమ్మకంతో ఓట్లు వేసిన చంద్రగిరి నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి చేసింది ఏమి లేదని ఆరోపించారు. నాలుగు పదవులు అలంకరించన ఎమ్మెల్యే నల్లధనంతో తన ఖజానా నిలుపుకుంటున్నారని తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఇచ్చిన హామీలు విస్మరించారని అన్నారు. రోడ్లు వేయడం, బ్రిడ్జిలు, కల్వర్టులు, వంతెనలు నిర్మించడం చిన్న తరహా పరిశ్రమలు తీసుకురావటం వంటి అంశాలను పూర్తిగా విస్మరించారని ఆవేదన వ్యక్తం చేశారు. వద్దన్నా గంజాయి మాత్రం పల్లెలో కూడా విచ్చలవిడిగా విక్రయాలు చేయిస్తున్నారని మండిపడ్డారు. దొంగ ఓట్లు నమోదుతో చంద్రగిరి పేరుప్రతిష్టలను దేశ వ్యాప్తంగా దిగజార్చేశారని ఆగ్రహించారు. ఇదేనా ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి పాలనా విధానమని ప్రశ్నించారు.

మద్యనిషేధం చేసి ఓట్లు అదుగుతానన్న హామీపై జగన్ మాటతప్పి మడమతిప్పాడని పులివర్తి నాని పేర్కొన్నారు. మద్యం రేట్లను 3 రెట్లు పెంచి, 57 నెలల పాలన లో సుమారు 2 లక్షలు కోట్ల నాసిరకం మద్యం అమ్మి, వాటిద్వారా సమకూరిన లక్షకోట్లు ఆదాయాన్ని తాడేపల్లి ప్యాలెస్ కు తీసుకెళ్ళాడని ఆరోపించారు. నాసిరకం మద్యం తాగిన వారిలో దాదాపు 35 లక్షల మంది ఆరోగ్యాలు దెబ్బతిని అనారోగ్యాలతో ఆసుపత్రుల పాలయ్యారన్నారు. అందులో 30 వేల మంది ప్రాణాలు కోల్పోయి వారి కుటుంబాలు రోడ్డున పడ్డారన్నారు. నాసిరకం మద్యం, గంజాయి, డ్రగ్స్ బారిన పడ్డ యువత నిర్వీర్యం అయిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జగన్ రెడ్డి నాసిరకం మద్యం వల్ల అత్యాచారాలు, నేరాలు భారీగా పెరిగాయన్నారు. రాబోయే 15 ఏళ్ళ పాటు మద్యం ఆదాయం తాకట్టు పెట్టి రూ.40 వేల కోట్లు అప్పు తెచ్చి తాడేపల్లి ప్యాలెస్ లో దాచుకొన్నారని విమర్శలు గుప్పించారు. వైకాపా ప్రభుత్వం రాష్ట్రంలో 4 లక్షల బెల్టు షాపులు, మొబైల్ షాపులు పెట్టించి ప్రజల రక్తమాంసాలతో మద్యం వ్యాపారం చేస్తున్నారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన నాయకులు, కార్యకర్తలు, మహిళలు,తదితరులు పాల్గొన్నారు.

# స్పందన కార్యక్రమంలో '86' ఫిర్యాదులు

**-వృద్ధులు,మహిళల ఫిర్యాదులకు ప్రాధాన్యత**

**-జిల్లా ఎస్పీ శ్రీమతి మలిక గర్గ్**

తిరుపతి అర్బన్ మేజర్‌న్యూస్: సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో 'స్పందన' కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ మలిక గర్గ్ (ఐపీఎస్) ఆదేశాల మేరకు దిశా డీఎస్పీ కాటమరాజు,ఎస్బి సిఐ రాజశేఖర్ వారు నిర్వహించి ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించి, సమస్యలకు సానుకూలంగా స్పందించి, ప్రతి ఒక్కరి ఫిర్యాదులను కూలంకుశంగా అడిగి తెలుసుకున్నారు. సంబంధిత పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ ద్వారా సమాచారం తెలిపి, స్పందన ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించి న్యాయం చేయాలని,ఎట్టి పరిస్థితుల్లో కూడా స్పందన ఫిర్యాదుల పట్ల అలసత్వం వహించకూడదని పోలీస్ అధికారులను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కుటుంబ కలహాలు, ఆర్థిక పరమైన నేరాలు, ఆస్తి తగాదాలు మరియు ఇతరత్రా కారణాలతో ప్రజలు ఫిర్యాదులు చేశారు.ఈ కార్యక్రమం ద్వారా జిల్లా ఎస్పీ కార్యాలయానికి జిల్లా నలుమూలల నుండి సుమారు "86" మంది వారి స్పందన ద్వారా విన్నవించుకున్నారు. స్పందన కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి,నిర్దేశించిన గడువు లోగా ఫిర్యాదు దారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించడం జరుగుతుందని,సుదూర ప్రాంతాల నుండి ప్రయాసపడి ఎస్పీ కార్యాలయానికి రాలేని వృద్ధులు,మహిళలు వారి పరిధి పోలీస్ స్టేషన్ల నందు పిర్యాదు చేయవచ్చని, వాటిని కూడా స్పందన ఫిర్యాదు లాగానే పరిగణించి, పరిష్కరించడం జరుగుతుంది అని విజ్ఞప్తి చేశారు.

# లెవెల్ క్రాసింగ్ గేట్ నంబర్ 100 ప్రారంభోత్సవం

**తిరుపతిఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** దేశవ్యాప్తంగా రైల్వే స్టేషన్‌లను ఆధునీకరించేందుకు కేంద్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. దీంట్లో భాగంగా దేశవ్యాప్తంగా 41 వేల కోట్లతో నిర్మించిన 1500(రోడ్డు ఓవర్ బ్రిడ్జిలు), 554 రైల్వే స్టేషన్లు, అండర్ పాసులు ప్రధానమంత్రి చేతులు మీదుగా వర్చువల్‌గా ప్రారంభించి జాతికి అంకితం చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా తిరుపతి పార్లమెంటు జిల్లా తిరుపతి వ్యవసాయ విద్యాలయం దగ్గర అండర్ పాస్ నిర్మాణం ప్రారంభోత్సవం కార్యక్రమంలో రైల్వే అధికారులు బీజేపీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యదర్శి ఎస్ ముని సుబ్రహ్మణ్యం నాయకులతో కలిసి మాట్లాడుతూ దేశంలో మౌలిక సదుపాయాల కల్పనకు, దేశ ప్రజల అభివృద్ధికి మోడీ ప్రభుత్వం కోట్ల రూపాయలు ఖర్చు చేస్తుందన్నారు. మూడోసారి కేంద్రంలో అధికారంలోకి వచ్చేది బీజేపీ ప్రభుత్వమే అని స్పష్టం చేశారు. బిజెపి జిల్లా సాంస్కృతిక విభాగం కన్వీనర్ గుండాల గోపీనాథ్, భాను ప్రకాష్, సామంచి శ్రీనివాస్, సుబ్రహ్మణ్యం యాదవ్, మల్ల కుప్పం శేఖర్, మల్లారపు రవి ప్రసాద్, డాక్టర్ శ్రీహర్రావు, తొండమనాటి సుబ్రహ్మణ్యం రెడ్డి, అజయ్ కుమార్, రామకృష్ణ, పీసీ రాయలు రైల్వే అధికారులు బిజెపి శ్రేణులు పాల్గొన్నారు.



# ముఖ్యమంత్రికి సంయుక్తంగా స్వాగతం

**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్:** చిత్తూరు జిల్లా కుప్పం పర్యటనకు విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి స్వాగతం పలికిన శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి, తిరుపతి పార్లమెంట్ సభ్యులు మద్దిల గురుమూర్తి సమక్షంలో ఏపీఎస్‌ఆర్టీసీ రాష్ట్ర వైస్ చైర్మన్‌గా అవకాశం కల్పించి నందుకు వైయస్ జగన్మో హన్ రెడ్డిని దుశ్శాలువతో సన్మానించి కృతజ్ఞతలు తెలియజేశారు.



# శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంనకు రావణాసుర వాహనం వితరణ

**- దేవస్థానం ధర్మకర్త మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు**

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంకి రావణాసుర వాహనం హైదరాబాదు వాస్తవ్యులు జ్యోతి, ఊరుందూరు గ్రామానికి చెందిన ధర్మయ్య, సహకారంతో రావణాసుర వాహనంనీ శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్త మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు సమక్షంలో దేవస్థానంనకు విరాళంగా అందజేశారు, అనంతరం దాతలకు దేవస్థానం ధర్మకర్త మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు స్వామి అమ్మవార్ల శేష వస్త్రంతో సత్కరించి శ్రీ జ్ఞాన ప్రసూనాంబిక సమేత శ్రీకాళహస్తి స్వామి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఇంజనీరింగ్ శాఖ అధికారులు వర్క్ ఇన్స్పెక్టర్ సూర్య ప్రతాప్ స్థపతి కుమార్, పసుపులేటి కామేశ్వరరావు, పరిచారకులు చందు శర్మ తదితరులు పాల్గొన్నారు.



రావణాసుర వాహనాన్ని విరాళం ఇస్తున్న దాతలు

# టీటీడీ చైర్మన్, తిరుపతి జిల్లా ఎస్పీకి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలుకు ఆహ్వానం

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** దక్షిణ కాశీగా పేరుగాంచిన శ్రీకాళహస్తీశ్వరస్వామి దేవస్థానం మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ఆహ్వానపత్రికను టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, తిరుపతి జిల్లా ఎస్పీ మల్లిక గార్గ్‌కు సోమవారం శ్రీకాళహస్తీశ్వరస్వామి దేవస్థానం ధర్మకర్త మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు, దేవస్థానం ఈవో నాగేశ్వరావు అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం సిబ్బంది చైర్మన్ సీసీ సుదర్శన్ రెడ్డి, పసుపులేటి కామేశ్వరరావు, వేద పండితులు ఆంజనేయ శర్మ, త్రినాథ్ శర్మ, పరిచారకులు రాఖీ శర్మ, పట్టణ ప్రముఖులు కొండూరు నంద, శ్రీవారి సురేష్, బాల, సుధీర్, సాయి తదితరులు పాల్గొన్నారు.





## విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ

**సోమల, మేజర్‌న్యూస్:** మండలం లోని సూరయ్యగారిపల్లె, సోమల ఉన్నత పాఠశాలలో పదోవ తరగతి చదువుతున్న విద్యార్థులకు యూ టీఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ జీసీకే ప్రసాద్ స్టడీ మెటీరియల్స్‌ను సోమవారం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆ యన మాట్లాడుతూ వారి తల్లిదం డ్రులు శివమ్మ,జగన్నాథంల జ్ఞాపకా ర్థం రూ.10 వేలు విలువ చేసే స్టడి మెటీరియల్‌ను ఉచితంగా అందించా రన్నారు. విద్యార్థులకు రాబోవు పరీక్షలు దృష్టిలో ఉంచుకొని కష్టపడి చదివి పాఠశాలకు , తల్లిదండ్రులు మంచి పేరు తెలివాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నిరంజన్ , నాగరాజ ఉపాద్యాయులు హరినాథ్,అరుణ,విద్యావతి,మస్తాన్ పాల్గొన్నారు.


సోమలలో విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేస్తున్న జీసీకే ప్రసాద్

## ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాం ప్రారంభం



తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్: శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాల యంలోని డిఎస్టీ - క్యూరి- ఏఐ సెంటర్ ఆధ్వర్యంలో వారం రోజులు పాటు నిర్వహించే నేషనల్ ఫాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ “సిగనిఫికెన్స్ అఫ్ ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్ అండ్ ఆగ్మెంటే రియాలిటీ ఇన్ వేరియస్ అప్లికేషన్స్” అనే కార్యక్రమం సోమవారం ఘనంగా ప్రారంభ మైంది. ఈ కార్యక్రమానికి మహిళ వర్సిటీ వైస్ ఛాన్సెలర్ ఆచార్యా డి. భారతి, ఆచార్య జి.హేమంత కుమార్, ఫార్మర్ వైస్ ఛాన్సెలర్, యూనివర్సిటీ అఫ్ మైసూర్, మైసూర్ ముఖ్య ఉపన్యాసకులుగా హాజరై ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్ అండ్ ఆగ్మెంటే రియాలిటీ అప్లికేషన్స్ గురించి దాని ప్రముఖయాతాను వివరించారు. దీనికి రిజిస్ట్రార్ ఆచార్య ఎన్.రజని అధ్యక్షాత వహించారు. క్యూరి- ఏఐ సెంటర్ కోఆర్డినేటర్ ఆచార్య ఎస్.జ్యోతి సెంటర్ చేపట్టిన కార్యక్రమాలను ఎఫ్ డి పి ప్రాముఖ్యతను వివరించారు. దీనికి ఆచార్య కె.ఉష రాణి మరియు ఆచార్య టీ.సీత కుమారీ కన్వీనర్స్‌గా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుండి పలువురు ఉపాధ్యాయులు పరిశోధకులు పాల్గొన్నారు.

## చలో కుప్పం -పంచాయతీకి ఒక బస్సు

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** మండలం నుండి కుప్పం ముఖ్యమంత్రి పర్యటనకు బయలుదేరిన బస్సులు.మండలం లోని 19 గ్రామపంచాయతీల నుండి ఒక్కొక్క బస్సు దాదాపు నలబై మందితో బయలు దేరినది.ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కుప్పం పర్యటన లో భాగంగా శాంతిపురం మండలం లో హంద్రీ-నీవా కాలవల ద్వారా చెరువులను అనుసందానం చేస్తూ ఏర్పాటు చేసిన సభకు తరలివెళ్ళారు.తరలివెళ్ళిన బస్సులకు చారాల నందు బోజనం ఏర్పాట్లు చేశారు.ఈ కార్యక్రమం స్థానిక సర్పంచ్ విజయకుమారి,మండల యస్సి సెల్ అధ్యక్షుడు వరదన గోవిందయ్య ఆధ్వర్యంలో జరిగింది.



## జిసిటిఏ డైరీ ఆవిష్కరణ


డైరీ ఆవిష్కరిస్తున్న కళాశాల ప్రిన్సిపాల్

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** వెదు రుకుప్పం డాక్టర్ వైఎస్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జి సి టి ఏ 2024 డైరీని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అన్నపూర్ణ శారద సోమవారం ఆవి ష్కరించారు. ఈ సందర్భంగా కామ ర్స్ విభాగం అధిపతి డాక్టర్ కే శంకర్ రెడ్డి మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యల పరిష్కరించడంలో ఎల్లప్పుడు ముందుంటుందన్నారు. కార్యక్రమంలో జిసిటిఏ కళాశాల మెంబర్స్ ప్రసన్న లత, డాక్టర్ కే రుష్మ, డాక్టర్ కే శంకర్ రెడ్డి, డాక్టర్ డి బక్షు, సతీష్ కుమార్, శ్రీనివాసులు, నాగేశ్వరరావు, చంద్రబాబు, సురేంద్రబాబులు పాల్గొన్నారు.

## టీకేం పురంలో బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** మండలం లోని టీకేమ్ పురం పంచాయతీలో గం గాధర నెల్లూరు టిడిపి అభ్యర్థి తామస్ సూచనల మేరకు సోమవారం టిడిపి నాయకులు బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లి తెలుగుదేశం పార్టీ మేనిఫెస్టో తో కూడిన కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో బూత్ కన్వీనర్ మోహన్ రెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షుడు అయ్యప్ప, డేటా అబ్జర్వర్ మారేపల్లి మురళి, టిడిపి కార్యకర్తలు సురేందర్ రెడ్డి, అశోక్, రాణమ్మ, మహిళలు పాల్గొన్నారు.


టికేం పురంలో బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమం నిర్వహిస్తున్న తెలుగు తమ్ముళ్లు

# ఇల్లు లేని వారికి ఇంటి జాగా చూపించాలి

**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** కుంట్రపాక వద్ద ఇల్లు లేని నిరుపేద లకు పోరాటాల ద్వారానే ఇల్లు వేపిస్తామని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యు లు ఏ.రామానాయుడు జిల్లా కార్యదర్శి పి. మురళి అన్నారు. సోమ వారం ఉదయం పది గంటలకు తిరుపతి ఆర్‌డిఓ ఆఫీస్ వద్ద ఇల్లులేని పేదలతో పెద్ద ఎత్తున ధర్నా చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ తిరపతి తిరుపతి రూరల్ ప్రాంతాలలో నివాసమున నిరుపేదలకు 35 వేల పైగా జగనన్న ఇంటి పట్టాల మంజూరు చేశారని పేద ప్రజల నివాసానికి అందుబాటులో లేనటువంటి లేఅవుట్లు వేశారా తప్ప ప్రభు త్వం ఇల్లులు కట్టించిన పాపాన పోలేదని వాపోయారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా 31 లక్షల మందికి ఇల్లు కట్టించామని గొప్పలు చెబుతున్నారు తప్ప తిరుపతి నగరానికి వచ్చి ఒకసారి లేఔట్‌లలో పరిశీలన చేయాలని దుయ్యబట్టారు. కుంట్రపాకం వద్ద 612 సర్వేనెంబర్‌లో గల భూమి తిరుపతి రూరల్ ప్రజలకు అనుగుణంగా ఉంటాదని ప్రభుత్వం పేదలకు ఇల్లులు ఇవ్వడానికి క్లీన్ చేస్తే కొంత మంది కబ్జాదారులు అడ్డుకోవడంతో ప్రభుత్వ అధికారులు వెనుతిరిగారని దుయ్యబట్టారు. ప్రభుత్వం ఇళ్ల స్థలాల కోసం భూముల కేటాయిస్తే ఆ భూములన్నీ వివాదాల మధ్య నడుస్తుంటే పేదల ఇల్లు కట్టుకోలేని పరిస్థితిలో ఉన్నారని అలాంటి పేదలతో ప్రభుత్వ భూము ల్లో గుడిసెలు వేస్తే పోలీసు యంత్రాంగాన్ని అడ్డుపెట్టుకొని దౌర్జన్యంగా పేదలను భయభ్రాంతులను చేసి అక్రమ అరెస్టులు చేయడం దుర్మార్గ మన్నారు. భూ కబ్జాదారుల పైన చర్యలు తీసుకోకుండా పేదల పైన రెవెన్యూ పోలీస్ యంత్రాంగం ప్రతాపం ఏమిటని వాపోయారు. అదే భూ ముల్లో వివిధ రూపాలలో పోరాటాల ద్వారానే పేదలకు కచ్చితం గా భూమి పంచుతామని ఎన్ని కేసులు పెట్టినా ఎదిరించి పేదలకు ఇల్లు వేపిస్తామని హెచ్చరించారు. తిరపతి తిరుపతి పరిసర ప్రాంతాల్లో హథిరాంజీ మఠం భూము లలో భూకబ్జాదారులు అపార్ట్మెంట్లు విల్లాస్



కట్టుకుంటూ ఉంటే మట్టం అధికారులు వారి పైన ఎలాంటి చర్యలు తీసుకోకుండా భూకబ్జాదారులు ఇచ్చే ముడుపులు తీసుకొని నిమ్మ కనీ రు ఎత్తట్లేదు వ్యవహరిస్తున్నారని వాపోయారు. శ్రీనివాస కళ్యాణ మం డపాల వద్ద పేదవాడు చిరు వ్యాపారం చేసుకుంటూ ఉంటే వారిపై దౌర్జన్యం చేసి తొలగించాలని చూస్తే అడ్డుకున్న సిపిఐ నాయకులు పై అక్రమంగా కేసులు పెట్టారని దుయ్యబట్టారు. హతి రాంజీ మఠం భూ ముల్లో సిపిఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున భూ పోరాటం చేసి పేదలకు ఇల్లు పంచుతామని హెచ్చరించారు. అనంతరం ఏవోకి అర్జీ ఇచ్చారు. ఏవో మాట్లాడుతూ పై అధికారులతో మాట్లాడి పేదలకు న్యాయం చేస్తామన్నారు. అనంతరం ధర్నా విరమించారు. సిపిఐ నగర కార్యదర్శి జల్లా విశ్వనాథ్, జిల్లా కార్యవర్గ సభ్యులు చిన్నం పెంచలయ్య, కే రాధాకృష్ణ, బి నదియా నగర కార్యవర్గ సభ్యులు ఎన్ శివ, కేవైరాజా, ఎండి రవి, పద్మనాభరెడ్డి, బండి చలపతి, ఉదయ్ కుమార్, రామకృష్ణ, చంద్రశేఖర్ రెడ్డి, ఎన్ శ్రీరాములు, జింక నాగరాజు, సిహెచ్ శివ, కాలయ్య, రామమూర్తి' లక్ష్మీ, మునిశ్వర్, వెంకటేష్, సురేష్, ఏపీ బాల, ఆర్వి రమేష్, అల్లా బాషా, ప్రమీలమ్మ, బాబు, మహేంద్ర, శీను, అఖిల, పార్వతి, హరిత ఇల్లు లేని పేదలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## సీఎం జగన్‌కు చక్రవర్తి రెడ్డి ఘన స్వాగతం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** కుప్పం పర్యటనకు విచ్చేసిన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డికి రేణిగుంట విమానాశ్ర యంలో సోమవారం తిరుపతికి చెందిన ఎస్ డిహెచ్ఆర్ విద్యాసంస్థల చైర్మన్ డివిఎస్ చక్ర వర్తిరెడ్డి ఘనంగా స్వాగతం పలికారు. చక్రవర్తి రెడ్డితో పాటు రాష్ట్ర అటవీ శాఖ విద్యుత్ శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి, పలువురు ఎమ్మెల్యేలు స్వాగతం పలికిన వారిలో ఉన్నారు.

## ఉరేసుకుని వ్యక్తి ఆత్మహత్య

**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** మండలం బట్టం దొడ్డి రామాపురం గ్రామ సమీపంలోని ఓ యాచకుడు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకు న్నట్లు స్థానికులు తెలిపారు. కర్ణాటక రాష్ట్రం గౌరీబిదనూరు తాలూకా కుదిరేపాళ్యకు చెం దిన తిమ్మప్ప కుమారుడు వెంకటేషప్ప తిరుప తికి వెళుతుండగా మార్గమధ్యంలో మండలం లోని రామాపురం గ్రామ సమీపంలోని మామిడి తోపులో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఆత్మహత్యకు గల కారణాలు పోలీసుల దర్యాప్తులో తేలవలసి ఉంది. ఈ మేరకు పెద్దపంజాణి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



## రక్తదానం ప్రాణదానంతో సమానం

### - ఆర్‌కే కళాశాల ప్రిన్సిపాల్ రమేష్ బాబు

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** రక్తదానం ప్రాణ దానంతో సమా నంతో సమానమని ఆర్ కే కాలేజ్ ప్రిన్సిపాల్ ఎం.రమేష్ తెలిపారు. సోమవారం నగరంలోని స్థానిక మిట్టురు నందు గల ఆర్ కే జూనియర్, డిగ్రీ కళాశాల నందు వైదేహి సూపర్ స్పెషాలిటి హాస్పి టల్ బెంగుళూరు డిఎవస్ ఫోర్స్, ఎన్ఎస్ఎస్ యూనిట్ వారి సం యుక్త ఆధ్వర్యంలో నిర్వహిం చిన ఉచిత వైద్య రక్తదాన శిబిరంకు అనూహ్య స్పందన లభించిందని కళాశాల విద్యార్థుల తల్లిదండ్రులకు పరిసర ప్రాంతాల వారు సుమారు 200 మందికి ఉచితంగా బి.పి, షుగర్, గుండె వ్యాధులకు సంబందించిన ఈ సి జీ, ఎకో నేత్ర పరీక్షలను నిర్వహించారన్నారు. వైద్య పరీక్షలు చేయించుకున్న అనంతరం ఉచిత మందులు అందజేయడం జరిగిందని, స్థానిక కళాశాలకు చెందిన 75 మందికి పైగా డిగ్రీ విద్యార్థులు రక్తదానం చేశారన్నారు. ఈ కార్యక్రమము విజయవంతం కారడానికి సహకరించిన వైదేహి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ యాజమాన్యానికి, డాక్టర్లకు కి ఇతర సేవలు అందించిన సిబ్బందికి ఇతరులకు కళాశాల ప్రిన్సిపాల్ రమేష్ బాబు కృతజ్ఞతలు తెలియజేయడం జరిగిందన్నారు.



## వైద్య విలువలపై విద్యార్థులకు అవగాహన



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** ఎస్వీ వైద్య కళాశాల పూర్వ విద్యార్థుల భవనంలో 2019 బ్యాచ్ స్టూడెంట్స్ ఇంట ర్నషిప్ ప్రోగ్రాములో భాగంగా వైద్య వృత్తిలో విలువలపై వైద్య విద్యార్థులకు అవగాహన కార్యక్ర మాన్ని సోమవారం నిర్వహిం చారు. ఎస్ వి. వైద్య కళాశాల అదనపు వైద్య విద్య సంచాల కులు, ప్రిన్సిపాల్ డాక్టర్.పి.ఏ. చంద్ర శేఖరన్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి మెడికల్ ఎతిక్స్ సభ్యులు, (బీసీ.రాయ్ అవార్డు గ్రహీత) డాక్టర్.రాయపు రమేష్ బాబు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ వైద్య వృత్తిలో, పేద రోగులకు, ప్రజలకు, వైద్యం అందించే వాటిలో తీసుకోవాల్సిన ముఖ్య జాగ్రత్తలు వివరించారు. మెరుగైన వైద్యం అందించడంలో వైద్యుల పాత్ర ఎంతో ముఖ్యమైనదని, ఈ 2019వ సంవత్సరం వైద్య విద్యార్థుల బ్యాచ్ రేపు సంఘంలో మెరుగైన ఉత్తమమైన, వైద్యులుగా మెలగాలని, పాటించాల్సిన నైతిక విలువలు గురించి వైద్య విద్యార్థులకు ఆయన క్లుప్తంగా వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ వి వైద్య కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ వెంకటేశ్వర్లు, రుయా ఆసుపత్రి సూపరిటెండెంట్, డాక్టర్ జి రవి ప్రభు, ప్రసూతి ఆసుపత్రి సూపరిటెండెంట్ డాక్టర్ పార్థసారధి రెడ్డి, డాక్టర్ రాళ్ల ఉమాదేవి, వైద్యులు వైద్య విద్యార్థులు, ఎస్ వి వైద్య కళాశాల పిఆర్ఓ వీర కిరణ్ పాల్గొన్నారు.

## తహసీల్దారు కార్యాలయాన్ని సందర్శించిన జెట్పీ సీఈఓ



**సోమల, మేజర్‌న్యూస్:** స్థానిక తహసీల్దారు కార్యాలయాన్ని నూతనంగా జెట్పీ సీఈఓ, పుంగనూరు ఈఆర్వో గా బాధ్యతలు స్వీకరించిన గ్లోరియా సోమవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమెకు మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయ సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. కార్యక్రమంలో ఈఓపీఆర్డీ లక్ష్మీదేవి, సీనియర్ అసిస్టెంట్ సుధాకర్, పంచాయతీ కార్యదర్శి లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

## తితిదే ఉద్యోగుల వార్షిక క్రీడలు..

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** తితిదే ఉద్యోగుల వార్షిక క్రీడలు – 2024 ను మార్చి 1 తేదిన తితిదే పరిపాలన బిల్డింగ్ పరేడ్ గ్రౌండ్ లో చైర్మన్ తితిదే చైర్మన్, ఈవో లు ప్రారంభించనున్నట్లు టిటిడి ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు చీర్ల కిరణ్ తెలిపారు. ఈ క్రీడలలో పాల్గొనదలచిన టిటిడి ఎంప్లాయిస్ క్రీడాకారులు నేటి నుంచి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కోరారు. అలాగే క్రీడాకారులు ఆడే ఆటలను కూడా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కోరారు.

## సమష్టిగా పార్టీ గెలుపు కోసం పని చేయండి



**సోమల, మేజర్‌న్యూస్:** మండలంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అత్యధిక మెజారిటీనే లక్ష్యంగా సమష్టిగా పని చేయాలని తంబళ్లపల్లె ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి తెలిపారు. సోమవారం కుప్పం నియోజకవర్గం శాంతిపురం మండలంలో జరిగే రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పర్యటనకు వెళ్తు మార్గ మధ్యంలో సోమల ఇరికిపెంట డ్యాం వద్ద వైఎస్సార్ సీపీ నేతలతో కొద్ది సేపు ముచ్చటించారు. మండల స్థితి గతులపై ఆరా తీస్తూ అందరూ కలిసి కట్టుగా పనిచేసి పార్టీని బలోపేతం చేస్తూ గెలుపే లక్ష్యంగా కృషి చేయాలని సూచించారు. ఐదు సంవత్సరాల వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో ప్రతి కుటుంబానికి నవరత్నాల పథకాల ద్వారా అందిన లబ్దిని ఇంటింటికి తిరిగి ప్రజలకు తెలియజేయాలన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల ఉపాధ్యక్షుడు నాగభూషణం రెడ్డి,వైఎస్సార్ సీపీ నేతలు పీఎల్ఆర్ రాజారెడ్డి,వేముల హరినాథ్, గణపతి, మస్తాన్, బాషా, షావలీ, ప్రసాద్ పాల్గొన్నారు.

## ఘనంగా ముసిన అంకమ్మ తిరునాళ్ళు

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** మండలంలోని డిఎం పురం పంచాయతీలో ఉన్న ఎస్ఎన్ కండిగ గ్రామంలో వెలిసిన అంకమ్మ తిరుణాల సందర్భంగా ఉదయం ఆలయంలో అభిషేకం ప్రత్యేక పూజలు నుంచి అనంతరం మధ్యాహ్నం మహిళలు భక్తిశ్రద్ధలతో పొంగలి పెట్టి నైవేద్యం సమర్పించి జంతుబలులు సమర్పించారు అనంతరం ఆలయం వద్ద అన్న దాన సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ రాష్ట్రాల నుంచి భక్తులు గ్రామస్తులు పాల్గొన్నారు.



## సీఎం సభకు తరలిన వైసిపి నాయకులు



**సోమల, మేజర్‌న్యూస్:** కుప్పంలో నియోజకవర్గం శాంతిపురంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో జరగనున్న బహిరంగ సమావేశానికి మండలం నుంచి పెద్ద ఎత్తున వైసీపీ శ్రేణులు సోమవారం ఉదయం తరలివెళ్లారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వాహనాలలో శాంతిపురానికి బయలుదేరారు. హంద్రీ నీవా జలాలు కుప్పానికి తరలించిన ఘనత సీఎంకు దక్కిందని ఎంపీపీ ఈశ్వరయ్య, జడ్పిటిసి సభ్యులు అమాస కుసుమా మోహన్ అన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ప్రభాకర, వైఎస్సార్ సీపీ మండల ఉపాధ్యక్షుడు నాగభూషణం రెడ్డి, జిల్లా బిసి సెల్ ప్రధాన కార్యదర్శి వేముల హరినాథ, పీఎల్ఆర్ రాజారెడ్డి, బెంగళూరు సాంబయ్య, శ్రీరాములు, జయరాం పాల్గొన్నారు.

## అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు

**కల్లూరు, మేజర్‌న్యూస్:** పులిచెర్ల మండలంలోని అన్ని గ్రామాల్లో శాంతి భద్రతలకు విఘాతం కలిగించే కార్యకలాపాలు చేస్తే వారిపైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై రవి ప్రకాష్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ కల్లూరు పట్టణంలో రాత్రులందు అనుమానితులపై నిఘా ఉంచినట్లు ఆయన తెలిపారు. త్వరలో రానున్న ఎన్నికల్లో మండలంలోని అన్ని పోలింగ్ స్టేషన్లో పరిధిలో గతంలో కేసులు ఉన్న వారి పైన నిఘా ఉంచినట్టు తెలిపారు. సమస్యాత్మకమైన పోలింగ్ కేంద్రాల పైన నిఘా ఉంచినట్లు ఆయన పేర్కొన్నారు.

# నీ వెంటే ఉంటాం...నీ గెలుపునకు సైనికుల్లా పనిచేస్తాం

## - టిడిపి యువ నేత శంకర్ యాదవ్



**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** మీ వెంటే ఉంటాం 2024 ఎన్నికల్లో అఖండ మెజారిటీతో గెలుపుకు యుద్ధ సైనికులా పనిచేస్తామని టిడిపి యువనేత శంకర్ యాదవ్ నగిరి నియోజకవర్గ టిడిపిఎమ్మెల్యే అభ్యర్థి గాలి భాను ప్రకాష్ కుహామీ ఇచ్చారు. దీనిలో భాగంగా సోమవారం ఉదయం గాలి భాను ప్రకాష్‌ను తన స్వగృహంలో శంకర యాదవ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శంకర్ యాదవ్ గాలి భాను ప్రకాష్‌ను ఉద్దేశించి మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో గాలి భాను ప్రకాష్ గెలుపుకు నిరంతరం కృషి చేస్తామన్నారు. తన తోటి యువతతో కలిసి భాను అఖండ మెజార్టీతో గెలిపించడంతోపాటు పార్టీని గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు బలోపేతం చేయడంలో శంకర్ యాదవ్ యువత ముందు ఉంటుందన్నారు. ఇప్పటికే ఇటు తిరుపతి నియోజకవర్గం అటు నగిరి నియోజకవర్గ ఓటర్ల అభివృద్ధికి తెలుగు దేశం పార్టీ బలోపేతానికి పేదల సమస్యలపై నిరంతరం పోరాడుతున్న విషయాన్ని గుర్తు చేశారు. పేదలు బడుగు బలహీన వర్గాల ప్రజలు టిడిపిలోనే న్యాయం జరుగుతుందని చెప్పారు. అనంతరం గాలి భాను ప్రకాష్ మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్ పాలన పోయి చంద్రబాబు నాయుడు పాలన రావాలని చంద్రబాబు సీఎం అయితే తప్ప రాష్ట్రం అభివృద్ధి పథంలో నడవదన్నారు. ఆ దిశగా ప్రతి ఒక్కరూ ముఖ్యంగా యువత మహిళలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. అంతకు ముందు గాలి భాను ప్రకాష్ శంకర్ యాదవ్ ను శాలువా పుష్పగుచ్ఛాలతో ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో శంకర్ యాదవ్ యువత హరిబాబు గణేష్ సాయి ప్రవీణ్ శీను రాము, నగిరి నియోజకవర్గ యువ నేత సోము తదితరులు పాల్గొన్నారు.




## తిరుచానూరు పోలీసులు అక్రమ అరెస్టులు మానుకోవాలి

**తిరుచానూరు, మేజర్‌న్యూస్:** అక్రమ అరెస్టులతో సిపిఎం నాయకుల పోరాటాలను నిలువరించలేరని సిపిఎం నాయకులను అరెస్టు చేయడం అరచేత్తో సూర్యుడ్ని ఆపడమేనని సిపిఎం ముఖ్య నాయకులు ఎస్. జయ చంద్ర ఆగ్రహించారు. బిటిఆర్ కాలనీలో ఉండే 2700 మందికి ఇళ్ల స్థలాలు చూపించాలని కోరుతూ ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేయడానికి ప్రయత్నించిన సిపిఎం నాయకులను తిరుచానూరు పోలీసులు అక్రమ అరెస్టులు చేశారు. ఈ అక్రమ అరెస్టును నిరసిస్తూ సిపిఎం నాయకులు, మద్దతుదారులు తిరుచానూరు పోలీస్ స్టేషన్ వద్ద బైఠాయించారు. తమ నాయకులను విడిపించాలని సిపిఎం వారు సీ.ఐ శ్రీకాంత్ రెడ్డినీ కోరడంతో సిపిఎం కార్యకర్తలకు సీఐకు వాగ్వాదం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం ముఖ్య నాయకులు మీడియాతో మాట్లాడుతూ సిపిఎం నేతలు పేదవారి కోసం పోరాడుతుంటే ఇలా అక్రమ అరెస్టులు చేయడం దారుణమని అని ఆగ్రహించారు. తిరుచానూరు సిఐ శ్రీకాంత్ రెడ్డి వైఖరి ఆక్షేపించదగినదని ఆగ్రహించారు. అరెస్టు చేసిన సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు, మరో ఏడు మందిని తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం సిపిఎం ఆధ్వర్యంలో పోలీస్ స్టేషన్ ముందర సీఐ వైఖరినీ ఎండకగడుతూ నినాదాలు చేసారు. సిపిఎం కార్యకర్తల బయటాయింపుకు దిగివచ్చిన పోలీసులు సిపిఎం నాయకులతో మంతనాలు జరిపి అరెస్టు చేసిన వారిని విడిపించారు. విడుదలైన తర్వాత సిపిఎం నాయకులు వందవాసి నాగరాజు మాట్లాడుతూ ఇళ్ల స్థలాలు వచ్చేవరకు మన పోరాటం ఆగదని ఉద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు సుబ్రహ్మణ్యం, జయచంద్ర, డాక్టర్ సాయి లక్ష్మి, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం జగన్‌ను సన్మానించిన ఎంపీపీ

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** బాలాజీ కుప్పం పర్యటనలో ఉన్న రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డిని స్థానిక ఎంపీపీ సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి సంక్షేమ ప్రభుత్వం పని చేస్తుందని రానున్న ఎన్నికల్లో వైయస్సార్ పార్టీ ఫిర్యాదు అధికారంలోకి వస్తుంది, ప్రజలకు మరెన్నో సంక్షేమ పథకాలు అందించడం జరుగుతుందని తెలిపారు. కార్వేటినగరం మండలం నుంచి కుప్పానికి దాదాపు 16 బస్సుల్లో నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు. కార్యక్రమంలో వైఎస్ఆర్ పార్టీ కుటుంబ సభ్యులు రాజు మండల కన్వీనర్ శేఖర్ రాజు, ఎంపీపీ లతా బాలాజీ, స్థానిక సర్పంచ్ ధనంజయవర్మ, మండల కోఆప్షన్ సభ్యులు ప్రభాకర్ రెడ్డి సర్పంచులు ఎంపీటీసీలు పాల్గొన్నారు.



# పోరాటంతోనే జీతాల పెంపు

**తిరుపతి అర్బన్ మేజర్‌న్యూస్:** కళ్యాణకట్టలో పనిచేస్తున్న క్షురకలకు జీతాలు పెంచాలని,అక్రమంగా తొలగించిన 9 మందిని విధుల్లోకి తీసుకోవాలని కోరుతూ నేడు టిటిడి పరిపాలన భవనం వద్ద సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా మధ్యాహ్నం రెండు గంటలు వరకు జరిగింది. ధర్నా ఉద్దేశించి సిఐటియు జిల్లా అధ్యక్షులు జి. బాలసుబ్రమణ్యం,టీటీడీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు టి. సుబ్రమణ్యం మాట్లాడుతూ టిటిడి పాలకమండలి సమావేశంలో కార్పొరేషన్ లో కలవని క్షురకులందరికి కూడా 20,వేలు వేతనం పెంచారని అన్నారు. జీతాలు పెంచినందుకు టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డికి సిఐటియు తరపున ధన్యవాదాలు తెలియజేశారు. తొలగించిన తొమ్మిది మందిని కూడా విధుల్లోకి తీసుకుంటామని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి కందారపు మురళికి టీటీడీ చైర్మన్ ఫోను ద్వారా తెలియజేశారు. టీటీడీ పాలకమండలి సభ్యులు యానాదయ్య కళ్యాణకట్టలో పనిచేస్తున్న బార్బర్లను తప్పుదోవ పట్టిస్తున్నారని అన్నారు. టీటీడీలో కళ్యాణకట్టలో పనిచేస్తున్న బార్బర్ల సమస్యలపై నిత్యం పోరాడుతున్న విషయాన్ని యానాదయ్య గుర్తు పెట్టుకోవాలని అన్నారు. సిఐటియు నాయకులపై తప్పుడు ఆరోపణలు చేయడాన్ని మానుకోవాలని అన్నారు. అక్రమంగా తొలగించిన తొమ్మిది మందిని విధుల్లోకి తీసుకోకుండా బోర్డు సభ్యులు యానాదయ్య అడ్డుకుంటున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో క్షౌర వృత్తిదారుల సంఘం జిల్లా కార్యదర్శి ఎం.గంగులప్ప, సిఐటియు నాయకులు పి. ముని రాజా, డి.పార్థసారథి రెడ్డి,ఎం గంగులప్పా, ఎన్.రఘు కళ్యాణ కట్ట నాయకులు శ్రీహరి,ప్రసాదు, రెడ్డప్ప, వెంకటేష్, నరేంద్ర, వర, తిరుపతి స్థానికుల పోరాట సమితి నాయకులు డి ఎం సి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



## తలమొడుగులో మేకను చంపిన పులి

**– ఆందోళనలో గ్రామస్తులు**

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** మండలంలోని దుర్గసముద్రం గ్రామపంచాయతీ కేతనపల్లికి సమీపం లోగల తలమొడుగు అటవీ ప్రాంతంలో కేతనపల్లికి చెందిన తన మేకలను మేతకోసం తలమొడుగు అటవీ ప్రాంతానికి మేతకు తోలుకొని వెళ్ళాడు. సాయంత్రం ఇంటికి వస్తున్న మేకల మందపై పులిదాడి చేసింది. అంతలో మేకల మంద గుంపు చెదిరింది.మేకల కాపరి గట్టిగా కేకలు వేయగా ఒక మేక పై పడి గొంతుకొరికి చంపేసింది. అలాగే పొట్టబాగాన కొరికింది. ఇప్పటికే గాండ్లపల్లిలో రెండు మూడు ఆవులను, మేకలను, గొర్రెలను పొట్టన పెట్టుకుంది. అటవీ ప్రాంతానికి వెళ్ళాలంటే గ్రామస్తులు గజగజలాడుచున్నారు. వెంటనే అటవీశాఖ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుచున్నారు.



### నేటి "జయహౌ బిసి" సభను

## జయప్రదం చేయండి

**- టీడీపీ బీసీ నేతల పిలుపు**

**తిరుపతి అర్బన్, మేజర్‌న్యూస్:** నేడు (మంగళవారం) స్థానిక ఇందిరా మైదానంలో ఘనంగా నిర్వహించే జయహౌ బీసీ సభను జయప్రదం చేయాల్సిందిగా టిడిపి బీసీ నేతలు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక కపిలతీర్థం వద్దనున్న టిడిపి కార్యాలయం నందు తిరుపతి నియోజకవర్గ ఇంచార్జి మన్నూరు సుగుణమ్మ ఆద్వర్యంలో బిసి కమిటీ సమావేశం జరిగినది. ఈ కార్యక్రమంలో బిసి నాయకులు,క్లస్టర్ ఇంచార్జిలు, రాష్ట్ర జిల్లా నగర సాధికార అనుబంధ మహిళా బిసి నాయకులు పాల్గొన్నారు. జయహౌ బిసి కార్యక్రమం నేడు సాయంత్రం 5 గంటలకు ఇందిరా మైదానం నందు జరుగుతుందని, ఈ కార్యక్రమానికి నగర జిల్లా అనుబంధ కమిటీల నుంచి బీసీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తిరుపతి పార్లమెంట్ అధ్యక్షుడు జి.నరసింహ యాదవ్, తిరుపతి నియోజకవర్గం పరిశీలకుడు చిట్టిబాబు, కార్పొరేటర్, క్లస్టర్ ఇంచార్జి, రాష్ట్ర జిల్లా నగర బిసి నాయకులు పాల్గొన్నారు.



# తిరుపతి బరిలో.. నిలిచేదెవరు.. గెలిచేదెవరు!




**- పోటీల్లో ఆరుగురు ఆశావహులు**
**- రంగంలోకి జనసేననా...టీడీపీనా**

తిరుపతి ఓ ఆధ్యాత్మిక క్షేత్రం. ప్రపంచ పర్యాటక స్థలాల్లో ఒకటి. చారిత్రిక ప్రాశస్త్యం, నేపథ్యం కలిగిన ఈ ఆధ్యాత్మిక రాజధాని రాజకీయ రణ రంగానికి కేంద్ర బిందువు. మరో వైపు ప్రపంచ ఆధ్యాత్మిక చిత్రపటంలో చెరగని సంతకం తిరుపతి శాసనసభ స్థానం. ఏకచత్రాధిపత్యంగా ఉన్న కాంగ్రెస్ పాలకులకు దీటుగా రాజకీయ చైతన్యానికి తెరతీసిన యుగపురుషులకు కూడా నెలవు కావదంతో తిరుపతి నియోజకవర్గానికి ఓ ప్రత్యేకత ఏర్పడింది. డీలిమిటేషన్ ఆర్డర్స్ 1951ప్రకారం ఏర్పడిన తిరుపతి నియోజకవర్గానికి 15 సార్లు జరిగిన ఎన్నికల్లో విజయం సాధించిన అనేకమంది చరిత్రపుటల్లో నిలిచారు. ఇంతటి ప్రాధాన్యత సంతరించుకున్న తిరుపతి శాసనసభ నియోజకవర్గంలో ప్రస్తుతం 270, 762 మంది ఓటర్లు ఉన్నారు. ఇక్కడి నుంచి ప్రస్తుతం ఎవరు పోటీ చేస్తారు? ఎవరు విజయం సాధిస్తారు? అనేది చర్చనియాశం.

**వెండితెర నుంచి:** మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు.. ప్రముఖసినీ నటుడు ప్రజారాజ్యం అధినేత చిరంజీవి ఈ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేలుగా గెలుపొందారు. టిడిపి వ్యవస్థాపకులు ఎన్టీఆర్ తిరుపతిలో ఒకసారి విజయం సాధించారు. గతంలో.. తిరుపతిలో రెండు సార్లు గెలిచిన నాదముని రెడ్డి, పుత్తూరులో ఒకసారి గెలిచిన రెడ్డివారి రాజశేఖరరెడ్డి తండ్రి.. కొడుకులు. రెండు సార్లు తిరుపతిలో గెలిచిన అగరాల ఈశ్వరరెడ్డి కొద్ది కాలం శాసనసభ స్పీకర్‌గా వ్యవహరించారు. టిడిపి.. ప్రజారాజ్యం వ్యవస్థాపక అధ్యక్షుడు సినీ రంగం నుండి వచ్చిన వారే. తొలి సారి తిరుపతి నుండి పోటీ చేసిన వారే కావటం విశేషం.

**రాజకీయ చరిత్ర పుటల్లో:** తిరుపతి నియోజకవర్గానికి ఇప్పటి వరకు 15 సార్లు ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ ఏడు సార్లు, టిడిపి అయిదు సార్లు, వైసిపి ఒకసారి, స్వతంత్ర పార్టీ ఒకసారి, 2009 ఎన్నికల్లో ప్రజారాజ్యం అధినేత చిరంజీవి ఇక్కడి నుండి విజయం సాధించారు. తదనంతర పరిణామాల్లో ప్రజారాజ్యంను కాంగ్రెస్‌లో విలీనం చేశారు. ఆయనకు కేంద్ర మంత్రి పదవి దక్కడంతో ఆయన తిరుపతి ఎమ్మెల్యేగా రాజీనామా చేసారు. తరువాత జరిగిన ఉప ఎన్నికల్లో వైసిపి అభ్యర్థి భూమన కరుణాకర్ రెడ్డి గెలుపొందారు.

**రాజకీయ ఔదార్యం:** 2014 ఎన్నికల నాటికి ఇక్కడ రాజకీయ సమీకరణాల్లో మార్పులు జరిగాయి. 2014 ఎన్నికల్లో తిరుపతి నియోకవర్గంలో మొత్తం 2, 90,107 ఓట్లు ఉండగా, అందులో 1,71,507 ఓట్లు పోలయ్యాయి. టిడిపి నుంచి పోటీ చేసిన వెంకటరమణకు 99,313 ఓట్లు రాగా, వైసిపి నుంచి పోటీ చేసిన కరుణాకరరెడ్డికి 57,774 ఓట్లు వచ్చాయి. టిడిపి అభ్యర్థి వెంకటరమణ 41,539 ఓట్ల మెజార్టీతో గెలపొందారు. అయితే, ఎన్నికైన కొద్ద కాలానికే వెంకటరమణ అనారోగ్యంతో మరణించారు. ఆ తరువాత జరిగిన ఉప ఎన్నికల్లో ఆయన భార్య సుగుణమ్మ టిడిపి నుంచి పోటీ చేసారు. వైసిపి పోటీ పెట్టలేదు. కాంగ్రెస్ అభ్యర్థిపై సుగుణమ్మ 1,16,524 ఓట్ల ఆధిక్యతతో గెలుపొందారు.

**నిలిచేది ఎవరు:** అధికార వైయస్సార్సీపి నుంచి భూమన కరుణాకర్ రెడ్డి ప్రస్తుతం ప్రాతినిధ్యం వహిస్తున్నారు. రానున్న ఎన్నికల్లో ఆయన తనయుడు, తిరుపతి కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ అభినయ రెడ్డిని ఆ పార్టీ అభ్యర్థిగా ఆ పార్టీ ప్రకటించింది. వీరి ఏలుబడిలో అభివృద్ధి బాటలో తిరుపతి కాస్త మెరుగులు దిద్దుకుంది. తిరుపతికి ఫ్లై ఓవర్లు వేయడంతో పాటు విస్తరించిన నగరానికి అనుగుణంగా మాస్టర్ ప్లాన్ అమలులో స్మార్ట్ సిటీ నిధులతో కొత్త రోడ్లు వేశారు. అయితే నిధుల వినియోగంలో ఆశ్రితపక్షపాతం, అవినీతి అక్రమాలు జరిగాయని బహిరంగ ఆరోపణలు ఉన్నాయి. తిరుపతి నగరంలో ప్రధాన రహదారులు నిర్మించే టీటీడీ నిర్వహణ బాధ్యతలు మున్సిపాలిటీ అప్పగించింది. ఈ రహదారులు అధ్వానంగా ఉన్నాయి. అయితే తిరుపతి శివార్లలో కొత్తగా నిర్మించిన రోడ్లలో కోట్లాది రూపాయలు స్వాహా చేయడంతో పాటు మాస్టర్ ప్లాన్ అమలులో, ఇళ్ల కూల్చివేతలో వివక్షత చూపించారనేది బహిరంగ ఆరోపణ. కేటీఆర్ బాండ్లు జారీ చేయడంలో కూడా భారీ కుంభకోణం జరిగిందనేది తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి ఆనం శ్రీనివాసులురెడ్డి సాక్ష్యాధారాలతో సహా బయటపెట్టారు. భూ అక్రమణలో కూడా ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి అనుచరులు వీర విహారం చేశారని ఆరోపిస్తున్నారు.

**తనయుడి కోసం:** భూమన కరుణాకర్ రెడ్డి ఎమ్మెల్యే గానే కాకుండా టిటిడి చైర్మన్‌గా కూడా బాధ్యత వహిస్తున్నారు. సుదీర్ఘకాలంగా నాన్చుడు ధోరణిలో ఉన్న టీటీడీ ఉద్యోగులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయించడం, టీటీడీ అటవీ శాఖ కార్మికులకు మేలు చేయడం వంటి కార్యక్రమాలతో తన తనయుడు అభినయ రెడ్డి విజయం కోసం పాట్లు పడుతున్నట్లు విశ్లేషకులు చెబుతున్నారు. అయితే ఆత్మీయ సమావేశాలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి, ఆయన తనయుడు తిరుపతి నగర డిప్యూటీ మేయర్ అభినయ రెడ్డి 'భూ బాధితుల ఆత్మీయ సమావేశం నిర్వహించగలరా? అని జనసేన పార్టీ తిరుపతి నియోజకవర్గ నాయకుడు కిరణ్ రాయల్ ప్రశ్నించారు.

**టీడీపీకా..జనసేనకా:** తెలుగుదేశం, జనసేన పార్టీల మధ్య పొత్తు కుదిరినా నియోజకవర్గాల కేటాయింపు పూర్తి కాలేదని సమాచారం. దీంతో ఆ రెండు పార్టీల నుంచి ఏ పార్టీ వారు ఇక్కడ పోటీ చేస్తారనేది ప్రస్తుతం చర్చనీయాంశమైంది. తిరుపతి నియోజకవర్గంలోని 2,70,762 ఓటర్లలో సగం వంతు బలిజ సామాజిక వర్గానికి చెందిన వారే ఉన్నారు. ఈ సీటు తమకంటే తమకు కేటాయించాలని తెలుగుదేశం, జనసేన పార్టీల నేతలు ఇక్కడ నుంచి పట్టుబడుతున్నారు. జనసేన నుంచి మాజీ ఎమ్మెల్యే చదవవాడ కృష్ణమూర్తి సీటు ఆశిస్తున్నారు. గత ఎన్నికల్లో కూడా ఆయన ఈ పార్టీ నుంచి పోటీ చేసినా 5 వేల పైచిలుకు ఓట్లు మాత్రమే వచ్చాయి. ఈ సీటును జనసేన తిరుపతి నియోజకవర్గ ఇన్చార్జ్ కిరణ్ రాయల్‌తో పాటు, ఆ పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యుడు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ ఆశిస్తున్నారు. తెలుగుదేశం పార్టీ నుంచి మాజీ ఎమ్మెల్యే ఎన్. సుగుణమ్మ టికెట్ కోసం పట్టుబడుతున్నారు. అలాగే ఒకరిద్దరూ టికెట్ రేసులో ఉన్నప్పటికీ, తెలుగుదేశం, జనసేన కూటమిలో కుదరని ఏక అభిప్రాయం వల్ల ఏ పార్టీ అభ్యర్థి బరిలో ఉంటారనేది తేలలేదు. అందుకోసం ఈనెల ఆఖరులో విడుదలయ్యే రెండో జాబితా వచ్చేవరకు వేచి చూడక తప్పదు.

**తిరుపతిబ్యూరో, మేజర్‌న్యూస్**

# వైసిపి కబ్జాలకు ఎన్నారైల బలి

**టీడీపీ, జనసేన ఎన్నారైలకు అండగా నిలుస్తుంది : టీడీపీ నేతల స్పష్టం**

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** వైసీపీ అధికారంలోకి వచ్చిన నాలుగున్నర ఏళ్లలో రాష్ట్ర మొత్తం పేద ప్రజల భూములు కబ్జాకు పాల్పడ్డారని, తిరుపతిలో వైసీపీ నేతలు అధికరణ అడ్డం పెట్టుకొని ఎన్నారై భూములు కబ్జాలు చేశారని, పేద ప్రజల నుంచి ఎన్నారైల వరకు వైసిపి కబ్జాలకు బలవుతున్నారని టీడీపీ కార్పొరేటర్ ఆర్ సి మునికృష్ణ, పార్లమెంటు అధికార ప్రతినిధి ఊట్ల సురేంద్ర నాయుడు మండిపడ్డారు. సోమవారం వారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తిరుపతిలో భూములు కబ్జాలపై వారు మాట్లాడారు. వైసీపీ ప్రభుత్వంలో రోజురోజుకి ఆగడానికి అవుతున్నాయని, ఆఖరికి కష్టపడి సంపాదించుకున్న ఎన్ఆర్ఐ భూములను కూడా కబ్జాదారులు వదలడం లేదని కబ్జాలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎన్ఆర్ఐలకు టిడిపి అండగా నిలుస్తుందని , ఎవరైతే భూములు కోల్పోయిన ఎన్నారైలుకు న్యాయం జరిగే విధంగా తెలుగుదేశం పార్టీ జనసేన ఉమ్మడిగా పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు. మాస్టర్ ప్లాన్ ల రూపంలో ప్రజల ఆస్తులను కాజేసి సొంత మనుషులకి టి డి ఆర్ బాండ్లు జారీ చేసి నిజమైన భూములు కోల్పోయిన వారికి టిడిఆర్ బాండ్లు ఇవ్వలేదన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే ఎన్నారైలకు తెలుగుదేశం పార్టీ అండగా నిలుస్తుందని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో టిడిపి నగర ప్రధాన కార్యదర్శి నైనారు మహేష్ యాదవ్, ఆర్ పి శ్రీనివాసులు, సుబ్బు యాదవ్, శంకర్, ఎస్వీఎం శ్రీధర్, గంజిసుధాకర్ రెడ్డి, జగ్గా, నాగ ప్రతాప్, వెంకట్ రెడ్డి పాల్గొన్నారు.



జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.
కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116

## కుప్పంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ని కలిసిన కాణిపాకం ఆలయ ట్రస్టు బోర్డు చైర్మెన్, ఆలయ ఈవోలు



**ఐరాల, మేజర్‌న్యూస్ :** చిత్తూరు జిల్లా కుప్పం పర్యటనలో భాగంగా రామకుప్పం మండలంలో సోమవారం హంద్రీ నీవా కెనాల్ కాల్వ ప్రారంభోత్సవం సందర్భంగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి ని కాణిపాకం ఆలయ ట్రస్టు బోర్డు చైర్మెన్ ఎ. మోహన్ రెడ్డి,ఆలయ ఈవో ఎ. వెంకటేశు ,ఆలయ ఉపప్రధాన అర్చకులు ఎన్. సోమశేఖర్, వేదపండితులు మర్యాదపూర్వకంగా కలసి స్వగతం పలికిన తరువాత వేదపండితులు చే అశ్వరచన చేసిన అనంతరం స్వామి వారి తీర్ధ ప్రసాదాలు, పుష్ప గుచ్చాలు అందజేశారు. ఈమేరకు హంద్రీ నీవా కాల్వ ప్రరోభోత్సవం సంధర్భంగా కాణిపాకం దేవస్థానం తరుపున వేదపండితులు,అర్చకులు చేత ప్రత్యేక పూజలు నిర్వహించారు.

రాష్ట్రప్రథమ పౌరుడిని కలసిన

## పంచాయతీ ప్రథమ పౌరుడు



**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:**
ఆంద్రప్రదేశ్ ముఖ్యమంత్రి ,నవరత్నాల శృష్టికర్త,అభివృద్ధి ప్రధాత.మాటఇస్తే మడమ తిప్పనినేత ఐనటువంటి ఆంద్ర ప్రదేశ్ ప్రథమ పౌరుడైన జగన్మోహన్ రెడ్డిని చౌడేపల్లి ప్రథమ పౌరుడైన భరత్ వరుణ్ కలిశాడు.ఈ సందర్బంగా చౌడేపల్లి మండల అభి వృద్ధి పైన సర్పంచ్ ముఖ్యమంత్రితో ముచ్చటిం చారు .అంతే కాకుండా రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో నిర ంకుషంగా పార్టికోసం పనిచేస్తామని,ఈ సారి 175 నియోజక వర్గాలలో మన పార్టి జెండా ఎగరవేయడానికి కృషిచేస్తామని భరత్ వరుణ్ ముఖ్యమంత్రికి తెలియజేశాడు.

సీఎంకు స్వాగతం పలికిన

## తిరుపతి నగర పాలక సంస్థ మేయర్



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** కుప్పం పర్యటన నిమ్మితం విచ్చేసిన ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డికి తిరుపతి విమానాశ్రయంలో స్వాగతం పలికిన తిరుపతి నగర పాలక సంస్థ మేయర్ డాక్టర్ శిరీష.

## ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి ఆదేశాల మేరకే దేవస్థానంలో అక్రమాలు : బొజ్జల సుధీర్ రెడ్డి

**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్:**
శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం అక్రమాలకు అక్రమ కూల్చి వేతలకు ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి కారణమని వారి కనుసన్నల్లోనే పనిచేస్తున్న దేవస్థానం ఈవో అని సోమవారం పత్రిక విలేకరి సమావేశంలో శ్రీకాళహస్తి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ బొజ్జల సుధీర్ రెడ్డి తెలిపారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంపాలక మండల చైర్మన్ ఉన్నా కూడా ఎమ్మెల్యే నిర్ణయమే శిరోధార్యంగా పనిచేస్తున్న దేవస్థానం అధికారులు, పాలక మండలి చైర్మన్ అంజూరు శ్రీనివాసులుకి పత్రికా ముఖంగా తెలుగుదేశం పార్టీలో చేరాలని ఆహ్వానం పలికారు, గుడిలోని గంటలు మేము పత్రికా సమావేశం ఏర్పాటు చేసి ప్రశ్నిస్తే కాని మీరు గుడిలోని గంటలను మీడియా ముందు పెట్టరా అని ప్రశ్నించారు,ఈ సందర్బంగా 2108-19 సంవత్సర దేవస్థానం ఫండింగ్ ఎంత ఉంది ఇపుడు ఎంత ఉంది, దానిని ఎక్కడ వినియోగించారు అని శ్వేతపత్రం విడుదల చేయాలనీ బొజ్జల సుధీర్ రెడ్డి ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డికి సవాల్ చేశారు,

## జాతీయ స్థాయిలో శ్రీకాళహస్తి రైల్వే స్టేషన్

### బిజెపి నేత కోలా ఆనంద్ కుమార్



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్ :**భారతీయ జనతా పార్టీ యొక్క కేంద్ర ప్రభుత్వం శ్రీకాళహస్తి ప్రజలకు, శ్రీకాళహస్తి దేవస్థానం నకు వచ్చే వేలాదిమంది భక్తులకు మెరుగైన ఆధునిక సౌకర్యాలు కల్పించడం కోసం రైల్వే స్టేషన్ ను అమృత పథకంలోనికి నరేంద్రమోదీ చేర్చడం శ్రీకాళహస్తి నియోజకవర్గ ప్రజలు గర్వించదగ్గ విషయమని కోలా ఆనంద్ తెలిపారు, నరేంద్ర మోదీని అభినందించారు, మన ప్రధాన మంత్రి నరేంద్రమోదీ సోమవారం మధ్యాహ్నం వర్చువలుగా దేశం మొత్తం మీద 41వేల కోట్ల రూపాయల వ్యయంతో 554 రైల్వే స్టేషన్లను, 1500 వరకు అండర్ మరియు ఓవర్ బ్రిడ్జులను మొదట విడతగా పునఃప్రారంభ శంకుస్థాపన పరివర్తనకు న్యూ భారత్ కోసం కొత్త రైల్వే నినాద కార్యక్రమానికి నరేంద్రమోదీ శ్రీకారం చుట్టారు. అందులో భాగంగానే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ముఖ్యమైన స్టేషన్ అయిన శ్రీకాళహస్తి రైల్వే స్టేషన్, రైలు ప్రయాణికులు డిమాండ్లు అవసరాలను తీర్చే ఉద్దేశ్యంతో దాదాపుగా మొదట విడతగా 11.79 కోట్లతో వ్యయంగా శ్రీకాళహస్తి స్టేషన్ ను భారత్ అమృత్ పథకంలో తీసుకోబడింది. ఆధునిక ముఖ భాగాన్ని అభివృద్ధి చేయడం, వెయిటింగ్ హాళ్లను మెరుగుపర్చడం, ప్రయాణకుల అవసరాలను తీర్చే మాస్టర్ ప్లాన్లు అమలు చేయడం, రోడ్ల విస్తరణ, అవాంఛిత నుర్మాణాలు తొలగించడం, పార్కింగ్ లు, మెరుగైన లైటింగ్లు, మరుగు దొడ్లు, తగినన్ని ఉన్నత స్థాయి ప్లాట్ ఫారంలు, షెల్టర్లు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో అనేక సౌకర్యాలు ఏర్పాటు కోసం ఒక స్టేషన్ ఒక ఉత్పత్తి పథకం కోసం స్టాల్ కేటాయింపు మొదలైన అత్యాధునిక టెక్నాలజీని జోడించి అత్యంత శక్తివంతమైన, నాణ్యమైన శ్రీకాళహస్తి రైల్వే స్టేషనుగా నిర్మితం చేయడమే అమృత భారత్ రైల్వే స్టేషన్ పథకమని కోలా ఆనంద్ తెలుపుతూ ఈ సందర్భంగా నరేంద్రమోదీకి శ్రీకాళహస్తి నియోజకవర్గ ప్రజలు, యాత్రికులు తరపున కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి, నియోజకవర్గ అసెంబ్లీ పార్టీ కన్వీనర్ కోలా ఆనంద్ కుమార్, కో - కన్వీనర్ మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి, తిరుపతి జిల్లా అధ్యక్షులు చంద్రప్ప, స్టేషన్లు ఏరియా ఏ ఎన్ ఎం హరికృష్ణ రెడ్డి, స్టేషన్ మాస్టర్ మన్మోహన్, రాష్ట్ర సెక్రటరీ కె. రాజేశ్వరి, జిల్లా ఉపాధ్యక్షులు కొండేటి గోపాల్, మండల పార్టీ అధ్యక్షులు, స్టేషన్ డెవలప్మెంట్ కమిటీ సభ్యులు కునాటి నాగరాజు, లింగాబత్తిన గోపాల్, వేడం కృష్ణయ్య, మద్దు వాసు యాదవ్, ఈగల బాలాజీ, అమ్మపాలెం రమణా రెడ్డి, ప్రశాంతి రాజు, నవీన, చగణం శైలజ, ఉమా సింగ్, కన్నా వెంకటేశ్వర్లు, జీవి ఆమర్నాధ్, పేరుబోయిన ధర్మయ్య, మోదుగుల నాగరాజు, కోనేటి అయ్యప్ప, చొక్కాని రవిచంద్ర, బొక్కసం యుగంధర్, వేమ తిరుపాల్ నాయుడు, పెద్దపాలెం రవి అచ్చారి, గాండ్ల శివ, పుచ్చకాయల రమేష్ యాదవ్, కందాటి మునిరాజ, పుణ్యం ఢిల్లీ కుమార్, హరి, భరత్, నాని, టి. చెంచురెడ్డి బీజేపీ నేతలు, రైల్వే అధికారులు పాల్గొన్నారు.

## పార్టీ అభ్యున్నతికి కలిసి శ్రమిద్దాం...జి జే యం



**చిత్తూరు అర్బన్ మేజర్ న్యూస్.** తెలుగుదేశం పార్టీ అభ్యున్నతికి, చిత్తూరు నియోజకవర్గంలో తెలుగు దేశం పార్టీ విజయానికి అందరం కలసిసమిష్టి కృషి చేయాలని అందుకు మీ అందరి సహకారం అవసరమని సోమవారంతెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి సి ఆర్ రాజన్, మాజీ మేయర్ కటారి హేమలతను తెలుగుదేశం పార్టీ చిత్తూరు నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి, జిజేఎం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ గురజాల జగన్ మోహన్ వారి స్వగృహాలకు వెళ్లి కలసి అభ్యర్థించారు.

## బిజెపి ఎన్నికల ప్రచారం

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:**రాబోయే ఎన్నికలలో శ్రీకాళహస్తి నియోజకవర్గంలో కోలా ఆనంద్ కి శాసన సభ్యులు అభ్యర్థిగా ఒకసారి బిజెపి పార్టీ కమలం గుర్తుపై వోట్లు వెసి గెలిపించాలని, మోడీ కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి చేసిన అభివృద్ధిని పథకాలను వివరిస్తూ ప్రచారం చెయ్యడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు గరికపాటి రమేష్ బాబు, బిజెపి మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జి వి అమర్ నాథ్. పట్టణ ప్రధాన కార్యదర్శులు వాసు యాదవ్, పుణ్యం డిల్లీ కుమార్ సుబ్రహ్మణ్యం, ఓబిసి పట్టణ అధ్యక్షులు వెంకటేశ్వర్లు , పట్టణ ఉపాధ్యాయులు గోపాల్ పాల్గొన్నారు.



## టిడిపి అధికారంలోకి రాగానే జీడి నెల్లూరుకు పరిశ్రమలు తీసుకొస్తా-డాక్టర్ థామస్

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:**రాష్ట్రంలో తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రాగానే గంగాధర నెల్లూరు నియోజకవర్గంలో పరిశ్రమలను తీసుకొచ్చి నిరుద్యోగులకు అండగా ఉండాలని గంగాధర నెల్లూరు టిడిపి అభ్యర్థి డాక్టర్ థామస్ హామీ ఇచ్చారు. మండలంలోని కురివి కుప్పం గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య తాండవిస్తోందని, టిడిపి ప్రభుత్వం అధికారంలోకి రాగానే నిరుద్యోగ సమస్యను తీర్చడానికి కృషి చేస్తుందన్నారు. ముఖ్యంగా గంగాధర నెల్లూరు నియోజకవర్గంలో ఎక్కువ మంది వ్యవసాయం, పాడి రైతులు ఉన్నారని, అటువంటి కుటుంబాల్లో చదువుకున్న వ్యక్తులు ఉద్యోగం దొరకకుండా నానా ఇబ్బందులు పడుతున్నారని, వీటన్నిటిని దృష్టిలో ఉంచుకుని గంగాధర నెల్లూరులో వివిధ రకాలైన పరిశ్రమలను తీసుకొస్తానని హామీ ఇచ్చారు.ఉప ముఖ్యమంత్రి దమ్ముంటే పార్టీ గుర్తుపై పోటీ చేయకుండా స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేయాలని, తాను కూడా పార్టీ సింబల్ పై పోటీ చేయకుండా స్వతంత్రంగా పోటీ చేస్తానని అతనికంటే ప్రజల మద్దతు తనకే ఉంటుందని దీనిని గ్రహించి సవాలుకు పూనుకోవాలని నారాయణ స్వామికి సవాలు విసిరారు. కురివి కుప్పం సర్పంచ్ టిడిపిలో చేరికబీ కురివి కుప్పం సర్పంచ్ అబ్బుల్ రెడ్డి వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలో డాక్టర్ థామస్ ఆధ్వర్యంలో కండువా కప్పుకొని పార్టీలో చేరారు. అనంతరం అబ్బులు రెడ్డి మాట్లాడుతూ కురివి కుప్పం పంచాయతీ అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని టిడిపిలో చేరినట్లు ఆయన పేర్కొన్నారు. . తమ గ్రామానికి పశువైద్యశాలను మంజూరు చేయించడానికి థామస్ హామీ ఇచ్చినట్టు తెలిపారు. అనంతరం సర్పంచ్ ఆధ్వర్యంలో ఉప సర్పంచ్ హేమయ్య తో పాటుపలువురు 100 మందికి పైగాటిడిపి అభ్యర్థి థామస్ సమక్షంలో టిడిపి కండువాలు కప్పుకుని పార్టీలో చేరారు. అనంతరం కురివి కుప్పం పంచాయతీలో మన ఇంటికి మన తామస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. మీడియా కోఆర్డినేటర్ గురుసాల కిషన్ చంద్, మండల పార్టీ అధ్యక్షుడు లోకనాథ్ రెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ మోహన మురళి, బ్రాహ్మణపల్లి మాజీ సర్పంచ్ బట్టే చాణిక్య ప్రతాప్, కురివి కుప్పం టిడిపి నాయకుడు నాదముని రెడ్డి, విద్యార్థి విభాగం టీఎన్ఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు కావలి చక్రి, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సమాజ సేవకులకు పురస్కారాలు



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** నవ సమాజ ఫెడరేషన్ 13వ వార్షికోత్సవ వేడుకలను వ్యవస్థపాక జాతీయ అధ్యక్షులు నీరుగట్టు నగేష్ ఆధ్వర్యంలో సోమవారం ఎస్ వి యూనివర్సిటీ శ్రీనివాస ఆడిటోరియంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంకి ముఖ్య అతిథిలుగా పద్మావతి మహిళా యూనివర్సిటీ మాజీ రిజిస్ట్రార్ మమత, పద్మావతి డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ నారాయణమ్మ, కస్తూర్బ గాంధీ ట్రస్ట్ చైర్మన్ పిసి రాయల్, చదలవాడ సుచరిత, జ్యోతి ప్రకాష్, మల్లీశ్వరి దాసాజీ, వెంకట చలపతి, కామన్ మెన్ ప్రొటెక్షన్ ఫెడరేషన్ వ్యవస్థాపకులు కోడివాక చెందు విచ్చేశారు. 13వ వార్షికోత్సవం సందర్భంగా వివిధ రంగాలలో ప్రముఖులు 13 మందికి అవార్డులను ప్రధానం చేశారు. అవార్డులు తీసుకున్న వారిలో ప్రముఖులు ప్రొఫెసర్ బి వి మురళీధర్ కి రాజనీతి ఆచార్య రత్న అవార్డు, ప్రవీణ్ ఇన్స్టిట్యూట్ అఫ్ పారామెడికల్ చైర్మన్ వై ప్రవీణ్ కు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాలు 100 పైగా బహుకరించిన డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ ఆదర్శ రత్న అవార్డు, విశ్వం విద్యాసంస్థల అధినేత ఎన్ విశ్వనాథ్ రెడ్డి కి విద్యా రత్న అవార్డు, డాక్టర్( చిన్ని రాయల్ ) కి సేవా రత్న అవార్డు, ఉత్తమ విద్యార్థులకు అవార్డ్స్ అందజేశారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, విద్యార్థులను అల్లరింపజేశాయి. ఈ కార్యక్రమంలో యన్.ఎస్ ఎఫ్ నేతలు నందిని,యం.రమేష్, కిరణ్ కుమార్ రెడ్డి, నీల విజయ భాస్కర్, జయచంద్ర, నాగార్జున, రాజేష్ రాయల్, సి.వై.ఎస్.ఎస్.రాష్ట్ర అధ్యక్షులు జగదీష్, యస్.వి.యూనివర్సిటీ జేఏసీ చైర్మన్ బి.మురళి కృష్ణ, భారత్, హరీష్ పాల్గొన్నారు.

# గుండెపోటుతో మహిళ మృతి

**బంగారుపాలెం, మేజర్‌న్యూస్:** చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాళ్యం మండలం ఈచినేరిపల్లి పంచాయతీ వంకర వారి పల్లి గ్రామానికి చెందిన కె.దిలీప్ భార్య కే. రాశి వయస్సు(25) సంవత్సరాలు ఆదివారం సాయంత్రం గుండెపోటు రావడంతో తమ సొంత గ్రామమైన జంబు వారి పల్లి నుండి తిరుపతి సిమ్స్ ఆస్పత్రి కి తీసుకెళ్లారు. రాత్రి 8:30 గంటల ప్రాంతంలో గుండెపోటు తట్టుకోలేక ప్రాణాలు విడిచినట్లు గ్రామస్తులు తెలిపారు. ఈమెకు ఐదు సంవత్సరాల ఒక పాప ఉన్నట్లు తెలిపారు. అటు వంకరవారిపల్లె ఇటు జంబు వారి పల్లెలో విషాద ఛాయలు అలముకున్నాయి. సోమవారం సాయంత్రం ఈమెకు దహన దహన క్రియలు వీరి కుటుంబీకులు జరిపించారు.

# రేపు మండలంలో మంత్రి పెద్దిరెడ్డి పర్యటన

**సోమల, మేజర్‌న్యూస్:** రాష్ట్ర అటవీ, విద్యుత్, భూగర్భ గనుల శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి బుధవారం మండలంలో పర్యటించనున్నట్లు వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ గంగాధరం, ఎంపీపీ ఈశ్వరయ్య, జెట్పీటీసీ అమాస కుసుమ, పీఏసీఎస్ చైర్మన్ డాక్టర్ వెంకటేశ్వరరావు, ఏఎంసీ చైర్మన్ అరుణమ్మ ఓ ప్రకటనలో తెలిపారు. పర్యటనలో భాగంగా సబ్ స్టేషన్, ఆర్వో ప్లాంట్లు, మార్కెట్ యార్డు, బస్ షెల్టర్, గ్రామ సచివాలయ భవనాలు,ఆర్బీకే, వెల్నెస్ సెంటర్లను ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. మండల పర్యటనకు వస్తున్న మంత్రి పెద్దిరెడ్డి పర్యటనను ప్రజాప్రతినిధులు, అధికారులు, మాజీ ప్రజాప్రతినిధులు, వైఎస్సార్ సీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# టీటీడీలో వేతనాల పెంపుపై సిఐటియు హర్షం

**తిరుపతి అర్బన్, మేజర్‌న్యూస్:** తిరుమల తిరుపతి దేవస్థానంలో ఏళ్ల తరబడి విధులు నిర్వర్తిస్తూ తీవ్ర వివక్షకు గురవుతున్న వేలాదిమంది కార్మికులకు టీటీడీ పాలకమండలి వేతనాలు పెంచడం పట్ల సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కందారపు మురళి సోమవారం ఓ ప్రకటనలో హర్షం వెలిబుచ్చారు. టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డికి తాము పలుమార్లు చేసిన విజ్ఞప్తిని దృష్టిలో ఉంచుకొని సానుకూల నిర్ణయం చేసినందుకు కరుణాకర్ రెడ్డికి అభినందనలు తెలియజేశారు. టిటిడి క్యాంటీన్లు పర్మినెంట్ ఉద్యోగులకే నన్న భావన తొలగించి కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్, ఎఫ్ఎంఎస్ కార్మికులకు కూడా భోజన వసతి కల్పించడం పట్ల ఆయన హర్షం తెలియజేశారు. ఇదే తరహాలో బ్రహ్మోత్సవ బహుమానాన్ని అందరికీ వర్తింపజేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. భక్తులకు సేవలు అందించడంలో కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్, ఎఫ్ఎంఎస్ కార్మికులు నిర్వహిస్తున్న పాత్ర అనిర్వచ నీయమైనదని వారికి అందిస్తున్న సౌకర్యాలు పరిమితమైనవని గుర్తు చేశారు. వాస్తవంగా ముఖ్యమంత్రి రెగ్యులరైజ్ చేస్తామన్న హామీ అమలు కాలేదని,గత పాలకమండలి చైర్మన్లకు పలుమార్లు విజ్ఞప్తులు చేసినా పట్టించుకోలేదని గుర్తు చేశారు. కనీసం భూమన కరుణాకర్ రెడ్డి వారి గోడు విని తన పరిధిలో కొన్ని సౌకర్యాలు కల్పించడానికి చేసిన కృషిని అభినందిస్తున్నట్టు ఆయన ఆ ప్రకటనలో తెలిపారు. టీటీడీలోని కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్, ఎఫ్ఎంఎస్ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించడానికి తగినన్ని చర్యలను రాష్ట్ర ప్రభుత్వం చేపట్టాలని ఆయన ఆ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

# శివయ్య సేవలో రామకృష్ణ మఠం పీఠాధిపతులు, దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** దక్షిణ కైలాసమైన శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంనకు తిరుపతి శ్రీ రామకృష్ణ మఠం పీఠాధిపతులు అమృతానంద స్వామి అనంతరూపానంద స్వామీజీ, బర్గేశానంద స్వామీజీ, వారి శిష్య బృందం అమ్మవార్ల దర్శనార్థం విచ్చేశారు. వారికి దక్షిణ గాలిగోపురం వద్ద స్వాగతం పలికి స్వామి అమ్మవాళ్ళ ప్రత్యేక దర్శనం ఏర్పాటు చేశారు. అనంతరం దక్షిణామూర్తి వద్ద వారికి శేష వస్త్రాలతో సత్కరించి స్వామి అమ్మవార్ల తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణ మఠం సభ్యులు దేవస్థాన సిబ్బంది వేద పండితులు తదితరులు పాల్గొన్నారు.



# శ్రీకాళహస్తి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు సీఎం జగన్‌కు ఆహ్వానం



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** మార్చి 3 వతేదీ నుండి ప్రారంభం కానున్న శ్రీ జ్ఞానప్రసూనాంబిక దేవి సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలకు రావాల్సిందిగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ముఖ్యమంత్రి వై.యస్. జగన్మోహన్ రెడ్డికి సోమవారం ఆహ్వాన పత్రిక శ్రీకాళహస్తి శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి, చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు, ఈఓ కె.వి నాగేశ్వరరావు, పాలకమండలి సభ్యులు, ఆలయ అధికారులు అందజేశారు.

# ఒప్పంద వర్కర్లకు వేతనం పెంచాలి



**తిరుపతి అర్బన్, మేజర్‌న్యూస్:** ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయంలో ఒప్పంద సేవలు కింద పనిచేస్తున్న వర్కర్లకు కనీస వేతనం పెంచాలని కోరుతూ సోమవారం అగ్రికల్చర్ కళాశాల వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సిఐటియు ఆధ్వర్యంలో డిఆర్ఓకి వినతి పత్రం సమర్పించారు.అనంతరం లేబర్ కమిషనర్‌కు తొందరగా సమస్యను పరిష్కరించాలన్నారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకుడు ఎస్.జయచంద్ర, ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ పి.సాయి లక్ష్మి, అప్కాస్ రాష్ట్ర అధ్యక్షుడు చిన్నబాబు మాట్లాడుతూ సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలి గత నాలుగు సంవత్సరాల నుంచి పోరాడుతున్న ప్రభుత్వం పట్టించుకోకపోవడం బాధాకరం పేదలు దళితులు గిరిజనులు రెక్కాడితే డొక్కాడని పరిస్థితుల్లో కూలికి వెళుతుంటే కనీసం కనికరం లేకుండా వేతనం పెంచకుండా యూనివర్సిటీ యాజమాన్యం వారి జీవితాలతో చెలగాటమాడుతున్నది. బేసిక్ పే డిఏసిసిఏ తో కూడిన చేయాలి అగ్రికల్చర్ పరిధిలోని రీసెర్చ్ స్టేషన్లలో పనిచేస్తున్న కాంట్రాక్టు లేబర్ వివరాలను రీసెర్చ్ స్టేషన్‌లో నమోదు చేయాలి వారిని టైం స్కేల్ వర్కర్లకు గుర్తించాలని డిమాండ్ చేయడం జరిగింది. అగ్రికల్చర్ పరిధిలోని వివిధ రీసెర్చ్ స్టేషన్లో పనిచేస్తున్న కాంటాక్ట్ లేబర్ ను ఔట్సోర్సింగ్ కార్పొరేషన్‌లో చేర్చాలి నిబంధనలో ఉన్నప్పటికీ వాటిని యూనివర్సిటీ యాజమాన్యం తుంగలో తొక్కుతున్నది. కాంట్రాక్ట్ లేబర్ కు సంవత్సరం మొత్తం పని చూపించాలని డిమాండ్ చేయడం జరిగింది. గత 22 సంవత్సరాల నుంచి యూనివర్సిటీని నమ్ముకుని ఉన్న అగ్రి కల్చర్ కళాశాల వర్కర్స్ మొదటి ప్రాధాన్యత ఆఫీసులలో పనిచేస్తున్న స్లీపర్ అటెండర్ పోస్టుల్లో ప్రాధాన్యత ఇవ్వాలి కోరడం జరుగుతుంది. రాష్ట్ర ప్రభుత్వం ఔట్సోర్సింగ్ కార్మికులకు ఇస్తున్న ప్రమాద సహజ మరణ నష్టపరిహారం కూడా ఇవ్వాలి డిమాండ్ చేయడం జరిగింది. అదేవిధంగా కార్మిక శాఖ ఇచ్చిన ఆదేశాల ప్రకారం కాంట్రాక్టు లేబర్ కు జాతీయ పండుగ ఆరు సెలవులు ఇవ్వాలని ఉన్నప్పటికీ వాటిని అమలు చేయలేదు. ఇవన్నీ ప్రభుత్వం అమలు చేయకుండా పోతే పెద్ద ఎత్తున పోరాటాన్ని ఉధృతం చేస్తామని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు వరలక్ష్మి, చంద్రమ్మ, సుబ్బుముని లక్ష్మి రాధా, గిరి రేవతి, నాగరాజు, నవీన్, చక్రి, మురళి, రత్నమ్మ, లావణ్య,గుణ, గుర్రప్ప, రాధిక, జయంతి పాల్గొన్నారు.

# నకిలీ పాసుపుస్తకాలతో చెరువును అమ్మిన తల్లీ కొడుకు!



**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** మండలంలోని దుర్గసముద్రం గ్రామపంచాయతీ గాండ్లపల్లి మజారా సర్వే నెంబర్ 320/5 లో 0.4 సెంట్లు,320/6 లో 0.6 సెంట్లు భూమిని తన తల్లి కంపల్లి లక్ష్మమ్మ పేరున ఉందని చెరువు సర్వే నెంబర్లు వేసి అమ్మేసిన విషయం ఆలస్యంగా బయటపడింది.వివరాలు ఇలా ఉన్నాయి మండలం లోని చారాల గ్రామపంచాయతీ కురప్పల్లికి చెందిన కంపల్లి లక్ష్మమ్మ కు దుర్గసముద్రం గ్రామపంచాయతీ గాండ్లపల్లి వద్ద భూములు కలవు ఐతే ఆ భూములను అమ్ముటకు లక్ష్మమ్మ నిర్ణయించుకున్నది.ఈ విషయం తన కుమారుడు జయచంద్ర కు తెలియజేసింది. ఐతే గాండ్లపల్లికి చెందిన తలారి రెడ్డెప్ప భూమి కొనుగోలుకు మక్కువ చూపాడు.ఐతే జయచంద్ర కుటుంబం రెడ్డెప్పకు చిన్నతనం నుంచి ఉన్న పరిచయం,పైగా జయచంద్ర చెరువు సర్వే నెంబర్లు వేసిన పాసుపుస్తకములు చూసి కొనుగోలుకు ఒప్పందం కుదుర్చుకున్నారు.అందులో 320 సర్వే నెంబర్లు కొంటేనే మిగతాభూములు ఇస్తామని కండీషన్ పెట్టడం తో సెంటు రూ. 8500 లతో పది సెంట్లు రూ.85000లకు రెడ్డెప్ప తన భార్య రాధమ్మ పేరున కొనుగోలు చేశాడు.అయితే రిజిస్ట్రేషన్ సమయం లో చెరువు నెంబర్లు గల భూమి మాత్రం అసైన్ మెంట్ భూమని దాన్ని అసైన్ మెంట్ ఫైల్ ద్వారా పట్టాదారు పాసు పుస్తకాలు చేయించుకోవాలని,మిగతా భూములు రిజిస్ట్రేషన్ చేయించారు. ఆరోజు మొత్తం నగదు ఒకలక్షాఎనబై ఐదువేలరూపాయలు జయచంద్ర తీసుకున్నాడు. ఐతే సదరు చెరువులకు సంబందించిన భూములు మాత్రం కేవలం పది వేలరూపాయలకు దస్తావేజులు రాశారని, అందులోనూ శాశ్వత విక్రయం రాశారని,సదరు భూమి పిత్రార్జితముగా లభించినదని,దానిపై ఎటువంటి దావాలుకూడా లేవని చెక్కుబందులు ఇలా ఉన్నాయి.తూర్పున అగిస్తప్ప ,మల్లికార్జున జమీను, పడమర అగిస్తప్ప జమీను,ఉత్తరం మల్లికార్జున జమీను,దక్షిణం చెరువు.అని తెల్పియున్నారు.అయితే ఇక్కడ జయచంద్ర తన అధికార బలం ఉపయోగించి చెరువు టెంచ్ ను వీళ్ళ భూమికి అవతలి వైపు తీయించాడు.అందుకే రెడ్డెప్ప సునాయాసంగా కొనగలిగాడని తెలుస్తుంది.ఈ విషయం పైన పెద్దమనుషుల సమక్షం లో వివరణ అడగ్గా మీతో నాకేం పని లేదని,మీరేం చేస్తారో చేసుకోండని జయచంద్ర అన్నాడని అతను వాపోయాడు.నకిలీ పాసుపుస్తకాలతో ఏమితెలియని మమ్మలను ఏమార్చి చెరువును అమ్మిన తల్లి కంపల్లి లక్ష్మమ్మ, ఆమె కుమారుడు జయచంద్రపై పోలీసులకు పిర్యాదు చేయనున్నట్లు రెడ్డెప్ప తెల్పాడు.

# హథీరాంజీ మఠం తాత్కాలిక మహంత్‌గా ఓంప్రకాష్ దాస్

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** శ్రీస్వామి హథీరాంజీ మఠం తాత్కాలిక మహంత్‌ను నియమిస్తూ హైకోర్టు ఉత్తర్వుల మేరకు ధార్మిక పరిషత్ ఓం ప్రకాష్ దాస్‌ను నియమించింది. ఈ మేరకు సోమవారం తిరుపతిలోని శ్రీస్వామి హథీరాంజీ మఠంలో ఫిట్ పర్సన్ కె.రమేష్ నాయుడు ఓం ప్రకాష్ దాస్ ను ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఫిట్ పర్సన్ రమేష్ నాయుడు మాట్లాడుతూ 4 నెలల్లో హథీరాంజీ మఠనికి తాత్కాలిక మహంతును ఏర్పాటు చేయాలని హైకోర్టు ఆదేశించిందన్నారు. ఆదేశాల మేరకే సోమవారం ఆయన బాధ్యతలు స్వీకరించారని చెప్పారు. హథీరాంజీ మఠం ఆధ్వర్యంలో జరిగే అన్ని ధార్మిక కార్యక్రమాల నిర్వహణ కోసం తాత్కాలిక మహంత్‌గా ఓం ప్రకాష్ దాస్‌ను నియమించిందన్నారు. ముందుగా ఓం ప్రకాష్ దాస్ మఠంలోని ప్రత్యేక పూజలు చేపట్టారు. ఆలయ అర్చకులు దగ్గరుండి పూజలు నిర్వహించారు. అనంతరం మఠం తాత్కాలిక మహంతుగా పదవి బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఆలయ అర్చకులు ఓం ప్రకాష్ దాసును ఘనంగా సత్కరించి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మఠం ఏఈఓ శ్రీనివాసుల రెడ్డి, జపాలి ఆలయ అర్చకులు హాన్స్ దాస్, కృష్ణ సిబ్బంది పాల్గొన్నారు.



## సీఎం జగన్
# కుప్పం పర్యటన దృశ్యమాలిక






















# అనంతలో షర్మిల ఎన్నికల నగారా!!

## నగరంలో రెపరెపలాడిన కాంగ్రెస్ జెండాలు







# టిడిపి జెండాలు మోసే కూలీలు జనసేన నేతలు

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** ఒంటరిగా రాజకీయంలో పోటీ చేసే దమ్ము లేక ప్రజా సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించి ప్యాకేజీ లబ్ధి కోసం చంద్రబాబు పంచన చేరి టిడిపి పార్టీ జెండాలు మోస్తున్న కూలీలు జనసేన నేతలని వైసిపి యువజన భాగం నేత పసుపులేటి సురేష్ రాయల్ విమర్శించారు. సోమవారం ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజా సంక్షేమం కోసం నగర అభివృద్ధి కోసం కేవలం డిప్యూటీ మేయర్గా నిరంతరం శ్రమిస్తు నిబద్ధత కలిగిన భూమన అభినయ రెడ్డి అని, ఆయనను విమర్శించే అర్హత జనసేన నేత కిరణ్ రాయలకు లేదని స్పష్టం చేశారు. వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి భూమన అభినయ రెడ్డిని విమర్శిస్తే తిరుపతిలో ఉండలేరని హెచ్చరించారు. అభినయ్ రెడ్డి చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక జనసేన నాయకులు నిరాధారమైన ఆలోచన చేస్తున్నారన్నారు. సాక్షాలు ఉంటే బహిరంగ చర్చకు సిద్ధమని అభినయ్ తప్పు చేసినట్టు తెలితే శిరచ్ఛేదనం చేసుకుంటానని సవాల్ విసిరారు. ఇకమీదట ఎమ్మెల్యే, కరుణాకర్ రెడ్డి, అభినయ్ రెడ్డి లను విమర్శిస్తే సహించేది లేదని హెచ్చరించారు. తమ నాయకుడు సిద్ధాంతం ప్రకారం ముందుకు పోతున్నామని ఆజ్ఞాపిస్తే తిరుపతిలో తిరగలేరని గట్టి వార్నింగ్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైసీపీ యువజన విభాగం నాయకులు ఆనంద్, అనిల్ రెడ్డి పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ సమావేశాన్ని జయప్రదం చేయండి

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి అనుబంధ సంఘాలు జిల్లా సమీక్ష సమావేశంలో పాల్గొని విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు రాజేంద్ర, కో ఇంచార్జ్ గోపి పిలుపునిచ్చారు. సోమవారం ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టులో జరిగిన విచారణ సందర్భంలో వైసిపి ప్రభుత్వం నుంచి ఎలాంటి న్యాయవాదులను పెట్టకుండా మాదిగ ఉపకులాలకు తీవ్ర అన్యాయం చేశారన్నారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు రాజకీయ పోరాటాలకు సిద్ధం అవ్వాలని పిలుపునిచ్చారు. ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ పై సుప్రీంకోర్టులో జరిగిన విచారణ భవిష్యత్తు కార్య చరణపై నేడు తిరుపతి నగరంలో తలపెట్టిన ఉమ్మడి జిల్లా సమీక్ష సమావేశంలో జయప్రదం చేయాలని కోరారు. ఈ సమీక్షకు ముఖ్యఅతిథిగా మందకృష్ణ మాదిగ హాజరుకానున్నారని, ఈ సమావేశానికి మాదిగ అనుబంధ సంఘాలు సభ్యులు కుల బాంధవులు హాజరుకావాలని పిలుపునిచ్చారు.



# ఘనంగా జాతీయ విజ్ఞాన దినోత్సవం

**తిరుపతి రెవెన్యూ మేజర్ న్యూస్ :** జాతీయ విజ్ఞాన దినోత్సవంఫిబ్రవరి 28, 2024, పురస్కరించుకొని, శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలోని జాతీయ సేవ విభాగానికి సంబందించిన యూనిట్స్ %X, XVII, XIX% వారు "టెక్నాలజీలో యువత సాధికారత" అనే థీమ్ తోటి పోస్టర్ మేకింగ్ పోటీలను విశ్వవిద్యాలయంలోని వివిధ విభాగాలకు సంబంధించిన 100 మంది విద్యార్థినిలు పాల్గొన్నారు. ఈ పోటీలు హెూం సైన్స్ విభాగంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా, ఎన్ఎస్ఎస్ యూనిట్-22 ద్వారా జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా ఫిబ్రవరి 26న వివిధ పాఠశాలల్లో పాఠశాల విద్యార్థులకు వ్యాసరచన మరియు పోస్టర్ల తయారీ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెూం సైన్స్ విభాగాధిపతి డా వి. బిందు, జాతీయ సేవ విభాగం కోఆర్డినేటర్ ప్రో. ఎం. విద్యావతి, ప్రోగ్రాం ఆఫీసర్స్ డా జి. శిరీష, డా ఎస్. శాంతి , డా వి. భార్గవి రెడ్డి %NSS% వాలంటీర్స్ , ఇతర అధ్యాపకులు పాల్గొన్నారు. ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు మానిటర్లుగా చురుకుగా పాల్గొని పోటీలను విజయవంతంగా నిర్వహించారు. విజేతలను జ్యూరీ



కమిటీ నిర్ణయిస్తుంది , ఫిబ్రవరి 28 జాతీయ సైన్స్ దినోత్సవం రోజున విశ్వవిద్యాలయంలో బహుమతులు పంపిణీ చేయబడతాయి. %చీూ% కోఆర్డినేటర్ ప్రో. ఎం. విద్యావతి , హెూమ్ సైన్స్ విభాగాధిపతి డాఎం వి. బిందు ప్రసంగిస్తూ యువత సాధికారత , సాంకేతికంగా ముందుకు నడవాలని ప్రోత్సహించారు.

# వైయస్సార్ పార్టీ ఎన్నికల కురుక్షేత్రానికి తొట్టంబేడు ప్రజలు సిద్ధం

**- వైయస్సార్ పార్టీ మహిళా నాయకురాలు బియ్యపు వాణిరెడ్డి**

**తొట్టంబేడు మేజర్ న్యూస్ :** శ్రీకాళహస్తి నియోజకవర్గం ఎన్నికల ప్రచారంలో భాగంగా తొట్టంబేడు మండలం కాసరం, కొండరాజుపల్లి గ్రామాలలో శ్రీకాళహస్తి శాసనసభ్యులు బియ్యపు మధుసూధన్ రెడ్డి సతీమణి బియ్యపు శ్రీ వాణి రెడ్డి పర్యటించారు. జగనన్న సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అందుతున్నాయంటూ జనం తెలిపారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ పార్టీ మండల అధ్యక్షులు ఉన్నం వాసు నాయుడు, ఎంపీపీ ఉన్నం నిర్మలమ్మ, జిల్లా సేవాదళ్ ప్రెసిడెంట్ ఢిల్లీ బాబు,కోవీ చంద్రయ్య నాయుడు, మని నాయుడు, శ్రీరాములు రెడ్డి, అలంకార్, రంగయ్య, సురేష్ రెడ్డి, పాపయ్య, మధు రెడ్డి, రఘునాథ్ రెడ్డి, శంకరయ్య, రాఘవులు, ప్రభాకర్, నెలవెల్లి ప్రసాద్, గిరి రెడ్డి, గంగాధరం, గురుమూర్తి, వేమాలయ, గౌస్ బాషా, భాస్కర్,



వైఎస్ఆర్ పార్టీ ప్రసారంలో బియ్యపు వాణి రడ్డి

చంద్రయ్య, నాగరాజు, జగదీష్, శ్రీనివాసులు మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.